

చిరుతేజ్‌సింగ్ రాథోడ్‌ను అభినందిస్తున్న జేసీ

భళా..!
చిన్నారి

నిమిషంలో 81 దేశాలను గుర్తించిన చిరుతేజ్‌సింగ్ రాథోడ్

గిన్నిస్‌బుక్ రికార్డు కోసం పరిశీలనకు..

అభినందించిన జేసీ దామోదర్‌రెడ్డి

7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

మహబూబాబాద్

మంగళవారం 22, ఆగస్టు 2017



20

గుట్టుగా..గుట్కా దందా





ఊరురా నిషేధిత గుట్కా అమ్మకాలు

ప్రధాన పట్టణాలే కేంద్రంగా విక్రయాలు నిర్వహిస్తున్న వ్యాపారులు

ఎన్‌పీడీ మద్యం వ్యాపారుల రంగప్రవేశంతో మారిన సీన్

సేల్స్‌మెన్లతో ఆర్డర్లు స్వీకరించి, సరుకు సరఫరా

గుట్టుచప్పుడు కాకుండా గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల దందా కొనసాగుతోంది. పలువురు వ్యాపారులు ఈ బేరాన్ని "మూడు అంబర్‌లు.. ఆరు సాగర్‌లు" అన్న చందంగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసుల వ్యూహాలకు అనుగుణంగా తమ దారుల్ని సవరించుకుంటూ, అడ్డదారుల్లో సరుకును గమ్యస్థానాలకు చేర్చుకొని జేబులు నింపుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు వరంగల్ నగరం కేంద్రంగా సాగిన గుట్కాల దందా ఇప్పుడు మహబూబాబాద్, జనగామ, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట, ములుగు వంటి పట్టణాల నుంచి కూడా బ్రోకర్ల ద్వారా జరుగుతోందని పోలీసువర్గాలు భావిస్తున్నాయి. ఈ బ్రోకర్లు బడా గుట్కావ్యాపారుల కనుసన్నల్లో లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

- ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

3



బృందావనం

ఇంటి చుట్టూ వందల చెట్లు

ఆయన వృత్తి వ్యవసాయం.. ప్రవృత్తి చెట్ల పెంపకం..

అద్భుతం బుడిగే సతీష్ ఇంటి ఆవరణం

ఆకట్టుకుంటున్న జీవనశైలి..

ఆదర్శనీయం అందరికీ..

20

వసతులున్న భవనంలోకి రామన్నపేట పాఠశాల

భయం పోయింది... బాగా చదువుకుంటాం: విద్యార్థులు

'ఆంధ్రజ్యోతికి' కృతజ్ఞతలు..: తల్లిదండ్రులు



2

మహిళా సంఘాలకు...
ట్యాబ్‌లు

ఆన్‌లైన్‌లోనే ఆర్థిక వ్యవహారాలు

ప్రతీ ఒక్కరి ఖాతా వివరాలు నిక్షిప్తం

నిర్వహణ చేసేది వీవోఏలు

జిల్లాలో 696 సంఘాలు, 1.64లక్షల సభ్యులు

2



9న ఎన్నికలకు సిద్ధం కావాలి

టీఆర్‌వీకేఎస్‌కు బల్బు గుర్తు కేటాయింపు

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

7



మహబూబాబాద్‌లో మాట్లాడుతున్న జాన్సన్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావును సన్మానిస్తున్న టీఆర్‌వీకేఎస్ నేతలు



మొక్కజొన్న లారీ డ్రైవర్ అరెస్ట్

రూ.5లక్షల విలువైన సరుకు స్వాధీనం

నిందితుడు గుంటూరు వాసి

గతంలో హత్యకేసులో అరెస్ట్

డీఎస్పీ రాజమహేంద్రనాయక్

3



కేసముద్రంలో విలేఖరులతో మాట్లాడుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

ఐదుగురు టెక్నికల్ అధికారుల సస్పెన్షన్

- డీఆర్డీవో వైవీ గణేష్

మహబూబాబాద్‌రూరల్ : జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న ఐదుగురు టెక్నికల్ అసిస్టెంట్లు(టీఏ)లు సస్పెండ్ చేసినట్లు డీఆర్డీవో వైవీ గణేష్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో విధులపై నిర్లక్ష్యం వహించడంతో పాటు, పెండింగ్ బిల్లులు చెల్లింపుల జాప్యం వల్ల వారిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. నెల్లికుదురు మండల టీఏ ఎస్.నరేష్, కేసముద్రం మండలం టీఏ జే.నరేష్, మరిపెడ టీఏ జి.శ్రీనివాస్, నర్సింహులపేట టీఏ జి.యుగేందర్, కొత్తగూడ టీఏ బి.నాగార్జునలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

నేడు సెక్యూరిటీ గార్డుల ఎంపిక

మహబూబాబాద్ జిల్లా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సెక్యూరిటీ గార్డుల ఎంపిక చేయనున్నట్లు డీఆర్డీవో పీడీ వైవీ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణత, ఫెయిలయిన అభ్యర్థులు 165సె.మీ ఎత్తు, 50కేజీ బరువు, 18 నుంచి30 సంత్సరాల వయస్సుగల అభ్యర్థులు తమ వెంట పదో తరగతి మెమో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులం, నివాసం ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలు తీసుకురావాలని చెప్పారు.

డ్రైవింగ్ శిక్షణ దరఖాస్తుదారులు 30న హాజరవ్వాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మహబూబాబాద్ జిల్లాలోని డ్రైవింగ్ శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకున్న గిరిజన అభ్యర్థులు ఈ నెల 30న సమీకృత సాంఘీక సంక్షేమ వసతిగృహం ఇందిరానగర్‌లోని కార్యాలయంకు హాజరుకావాలని డీటీడీవో నారాయణ స్వామి సోమవారం తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఎకనామికల్ సపోర్టుస్కీం-2017-18లో వాహానాల కొనుగోలు ద్వారా ఉపాధి కల్పన అందించుటకు ఫిబ్రవరి 2017న దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత సర్టిఫికెట్లు ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్హత స ర్టిఫికెట్, కులం, ఆదాయం, నివాసం, దరఖాస్తు చేసుకున్న ఫారం, రెండు పాస్‌ఫోటోలు వెంట తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు 08719-240999 నెంబర్ సంప్రదించాలన్నారు.

కబడ్డీ జాతీయ పోటీలకు ఎంపిక

కేసముద్రం : మండలంలోని అర్పనపల్లికి చెందిన షేక్ సద్దాం, యూనస్, షాహిద్, ముదురు రాజులు ఈనెల 25న బెంగుళూరులో జరిగే రూరల్ గేమ్స్ ఫెడరేషన్ కబడ్డీ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ గంధసిరి యాకాంబ్రం తెలిపారు. వరంగల్‌లో ఇటీవలె జరిగిన రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. ఈ మేరకు కేసముద్రంలో సదరు క్రీడాకారులను మార్కెట్ వైస్ ఛైర్మన్ వోలం చంద్రమోహన్, సర్పంచ్ డాక్టర్ అల్లం రమ, వోలం గోవర్ధనగిరి, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, షేక్ ఖాదర్, సింగని సంపత్, జాని, భిక్షపతిలు సోమవారం అభినందించారు.

మహిళా సంఘాలకు.. ట్యాబ్‌లు


గ్రామైక్య సంఘాలు, ఐకేపీ బాధ్యుల సమావేశం

ఆన్‌లైన్‌లోనే ఆర్థిక వ్యవహారాలు

ప్రతీ ఒక్కరి ఖాతా వివరాలు నిక్షిప్తం

నిర్వహణ చేసేది వీవోఏలు

జిల్లాలో 696 సంఘాలు, 1.64లక్షల సభ్యులు

కేసముద్రం : మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఏర్పాటు చేసిన మహిళా సంఘాల నిర్వహణ ఇక నుంచి అంతా ఆన్‌లైన్‌లో జరగనుంది. ఇందుకోసం గ్రామైక్య సంఘానికి ఒక ట్యాబ్‌లెట్ పర్సనల్ కంప్యూటర్ (ట్యాబ్)లను ఇవ్వనున్నారు. ఈ మేరకు ఇటీవలె మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌డీవో జిల్లా అధికారులు, మండల స్థాయిలోని ఐకేపీ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈవో పౌసమి బసు తెలిపారు. ఆర్థిక వ్యవహారాలన్నీ ట్యాబ్‌లతో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని ఆదేశించారు. ఇలా ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు ప్రతీ గ్రామైక్య సంఘానికి ఒక ట్యాబ్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. ఒక్కో గ్రామంలో ఒకటి నుంచి నాలుగు గ్రామైక్య సంఘాలు ఉంటాయి. ఒక్కో సంఘానికి ఒక గ్రామైక్య సంఘ సహాయకులు (వీవోఏ) ఉంటారు. ఒక సంఘం పరిధిలో 15 నుంచి 20 స్వయం సహాయ సంఘాలు(ఎస్‌హెచ్‌జీ) ఉంటాయి. ఒక్కో ఎస్‌హెచ్‌జీ కింద 10మంది సభ్యులుంటారు. ట్యాబ్‌ల ద్వారా బ్యాంకు రుణాలు, పొదుపులు, ఇతర అంశాలన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించాల్సి ఉంటుంది. ఒక సంఘం లావాదేవీలే కాకుండా సంఘంలోని ప్రతీ సభ్యురాలి వివరాలను నమోదు చేస్తారు. ఈ విధానం వల్ల అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకత పెరగనుంది.

ప్రతీ సభ్యురాలికి బ్యాంకు ఖాతా...

ఆన్‌లైన్ విధానంలో ఆర్థిక వ్యవహారాలు కొనసాగించనున్న నేపథ్యంలో ప్రతీ సభ్యురాలికి బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే బ్యాంకు ఖాతాలున్న మహిళలు తమ ఆధార్ నెంబర్‌తో అనుసంధానం చేయాల్సి ఉంటుంది. గతంలో సంఘం 1వ, 2వ లీడర్లు బ్యాంకు రుణం డబ్బులను డ్రా చేసుకుని సభ్యులకు ఇచ్చేవారు. పెద్దనోట్ల రద్దు తర్వాత నగదు లభ్యత లేని కారణంగా బ్యాంకు రుణాలను సభ్యుల ఖాతాల్లోకి మ్యాన్యువల్‌గా బ్యాంకుల్లో వోచర్ల ద్వారా బదిలీ చేయిస్తున్నారు. నూతన విధానం అమలైతే అంతా ట్యాబ్‌ల సహాయంతో ఆన్‌లైన్ ద్వారా తొలుత సంఘం ఖాతాలోకి అక్కన్నుంచి సభ్యుల ఖాతాల్లోకి నగదు బదిలీ అవుతాయి. ఈ విధానం ద్వారా మధ్య దళారులు, కమీషన్ల కోతలు ఉండవు. పైగా నగదు డ్రా చేసుకుని వస్తుండగా దొంగలు ఎత్తుకెళ్లడం, లీడర్లు రుణం డబ్బులను తగ్గించి సభ్యులకు ఇవ్వడం అలాంటివి ఇక నుంచి జరిగేందుకు అవకాశమే ఉండదు.



జిల్లాలో 1.64 లక్షల మంది సభ్యులు...

మహబూబాబాద్ జిల్లాలోని 16 మండలాల్లో 696 గ్రామైక్య సంఘాలుండగా వీటి పరిధిలో 16,095 స్వయం సహాయక సంఘాలున్నాయి. ఈ సంఘాల్లో 1,64,117 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరిలో 1,58,560 (96.61శాతం) మంది సభ్యుల ఆధార్ కార్డు వివరాలను సెర్ఫ్ వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. 1,44,217 మంది (87.87 శాతం) సభ్యుల బ్యాంకు ఖాతాలను రికార్డు చేశారు. ఇంకా 5,557 మంది సభ్యుల ఆధార్ వివరాలు, 1,99,00 మంది సభ్యుల బ్యాంకు ఖాతాలను ఎంటర్ చేయాల్సిఉంది. బ్యాంకు ఖాతాలు లేని సభ్యులకు ఐకేపీ సిబ్బంది కొత్త ఖాతాలను తెరిపిస్తున్నారు. జిల్లాలో 696 మంది గ్రామైక్య సంఘ సహాయకులు (వీవోఏ)లు ఉన్నారు. వీరే ఈ ట్యాబ్‌లను ఆపరేట్ చేయనున్నారు. ప్రతీ నెల సంఘంతోపాటు సభ్యుల ఆర్థిక వ్యవహారాలన్నీ ఈ ట్యాబ్‌ల ద్వారా నమోదు చేయనున్నారు. ఇంటర్‌నెట్ కనెక్షన్‌తో ఉండే ఈ ట్యాబ్‌లలో సెర్ఫ్ వెబ్‌సైట్‌లో రియల్‌టైం బేస్ట్ సాఫ్ట్‌వేర్‌లో ఆర్థిక వ్యవహారాలను నమోదు చేయనున్నారు. దీంతో ఎప్పటికప్పుడు సభ్యురాలి స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో స్థూల వివరాలను రిపోర్ట్‌ల రూపంలో పరిశీలించే వీలుంటుంది.

అవకతవకలకు ఆస్కారం ఉండదు..

- రాపాక కిరణ్‌కుమార్, ఏపీఎం, కురవి



వీవోఏలకు ట్యాబ్ ఇచ్చి ఆన్‌లైన్‌లోనే సంఘం ఆర్థిక వ్యవహారాలన్నీ నిర్వహిస్తే అవకతవకలకు ఆస్కారమే ఉండదు. కొన్ని సంఘాల్లో ఆర్థిక పరమైన అంశాలను సక్రమంగా నమోదు చేయకపోవడంతో సభ్యుల మధ్య వివాదాలు తలెత్తేవి. ట్యాబ్‌ల ద్వారా అమలయ్యే నూతన విధానంలో ఇలాంటివి జరగవు. ఒకవేళ ఇలాంటివి చోటు చేసుకుంటే తప్పు ఎక్కడ జరిగిందో సులువుగా దొరుకుతుంది.

వసతులున్న భవనంలోకి రామన్నపేట పాఠశాల


రామన్నపేట కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవనంలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

భయం పోయింది... బాగా చదువుకుంటాం : విద్యార్థులు

'ఆంధ్రజ్యోతికి' కృతజ్ఞతలు : తల్లిదండ్రులు

మహబూబాబాద్‌ఎడ్యుకేషన్ : అన్ని వసతులతో కూడిన నూతన భవనంలోకి మార్చడంతో ఆరు బయటకు వెళ్లాల్సినప్పుడు ఇక భయపడాల్సిన పనిలేకుండా పోయిందని రామన్నపేట పాఠశాల విద్యార్థులు పేర్కొంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారులో ఉన్న రామన్నపేటలోని పాఠశాల విద్యార్థుల కష్టాలపై "భయం భయంగా ఆరు బయటకు" అనే శీర్షికన శనివారం "ఆంధ్రజ్యోతి" మెయిన్ ఎడిషన్‌లో వచ్చిన ఫొటో కథనానికి కలెక్టర్ స్పందించిన విషయం తెలిసిందే. త్వరలోనే శాశ్వత భవన నిర్మాణానికి రూ.9లక్షలు కేటాయించాలని మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రావును ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సైతం రామన్నపేట పాఠశాల స్థితిగతులను పరిశీలించి రూ.5లక్షలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం సెలవుదినమైనప్పటికీ ఎంఈవో వివేకానంద అక్కడే ఉండి సదరు భవనానికి రంగులు వేయించి పాఠశాల నిర్వహణకు సిద్ధం చేశారు. సోమవారం ఎంఈవో వివేకానంద, వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలతలు కొబ్బరికాయలు కొట్టి అన్ని వసతులు కల్గిన భవనంలోకి పాఠశాలను మార్చారు. ఈసందర్భంగా ఆంధ్రజ్యోతికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక తమ భయం పోయిందని చెప్పారు. బాగా చదువుకుంటామని చెప్పారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు..

- యాళ్ల పుష్పలత, వార్డు కౌన్సిలర్



రామన్న పేట ప్రాథమిక పాఠశాలను నూత న భవనంలోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసి త్వరిత గతిన కొత్త భవనంలోకి మార్చే విధంగా కృషి చేసిన కలెక్టర్ ప్రీతిమీనాకు కృతజ్ఞతలు. అదే విధంగా నూతన భవన నిర్మాణ కోసం రూ.9 లక్షలు కేటాయించాలని కమిషనర్‌ను ఆదేశించడం హర్షనీయం. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకపోయామని, నిధులు మంజూరైనప్పటికీ స్థలం కేటాయించకపోవడంతో ఆ నిధులు వెనక్కిమళ్లి పోయాయి. ఇప్పుడు అలా జరగదనే నమ్మకంతో ఉన్నాం.

పిల్లలకు భయం పోయింది..

- గుగులోతు బాల్ సింగ్

రామన్నపేట కాలనీ వాసి



కాలనీ చివరలో అరకొర వసతులతో దట్టమైన చెట్ల మధ్య ఉన్న అద్దె ఇంట్లో పాఠశాలను నిర్వహిస్తుండడంతో అనుక్షణం భయపడి పోయాం. కలెక్టర్ చొరవతో ఇళ్ల మధ్యలో అన్ని వసతులతో కూడిన నూతన భవనంలోకి మార్చడంతో తమకు భయం పోయింది. గత 17 సంవత్సరాలుగా పరిష్కారం కాని పాఠశాల సమస్యను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన "ఆంధ్రజ్యోతి" దినపత్రికకు కృతజ్ఞతలు.

గుట్టుగా.. గుట్కా దందా!

- ఊరూరా నిషేధిత గుట్కా అమ్మకాలు
- చిన్న వయస్సులోనే నోటి క్యాన్సర్ భారీన పడుతున్న యువకులు
- అంతటా లభ్యం పేరుకే నిషేధం
- విచ్చలవిడిగా అమ్మకాలు

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి : మహబూబాబాద్ జిల్లా ఏర్పాటైన తర్వాత ప్రస్తుత ఎస్పీ కోటిరెడ్డి అనుసరించిన విధానాలతో అంబర్, గుట్కా వ్యాపారాలు మొదట్లో తగ్గినట్టే కనిపించాయి. పోలీసులు ఎక్కడికక్కడే నిఘా పెంచి వ్యాపారులపై ఉక్కుపాదం మోపారు. ఆకస్మిక దాడులతో లక్షలాది రూపాయల విలువైన అంబర్, ఖలేజా, గుట్కాల ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడంతో గుట్కా బేరగాళ్ల గుండెల్లో గుబులు మొదలైంది. దీనికి తోడు మళ్లీ దొరికితే పీడీయాక్ట్ పెడతామని స్వయాన ఎస్పీ హెచ్చరించడంతో కాస్త వెనక్కి తగ్గారు. సరుకును రహస్య ప్రదేశాల్లో దాచేసి అమ్మకాలు తగ్గించారు..



రహస్య ప్రదేశాల్లో స్టాక్..

మానుకోటలో ఎస్పీ హెచ్చరికలతో గుట్కా వ్యాపారులు సైలెంట్ అయ్యారు. ఆతర్వాతే అసలు కథ మొదలైంది. గతంలో నాన్ డ్యూటీ పెయిడ్(ఎన్‌డీపీ) మద్యాన్ని పొరుగు రాష్ట్రాల నుంచి తెప్పించి, విక్రయించేవారు రంగంలోకి దిగారు.. తమ సేల్స్‌మెన్‌లతో నిషేధిత అంబర్, సాగర్, తదితర గుట్కాలను కొని రహస్య గోదాముల్లో స్టాక్ చేస్తున్నారు. తమ సేల్స్‌మెన్‌ల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పట్టణాలకు చెందిన కొందరు వ్యాపారులను ఎంపికచేసి, వారికి లక్షలాది రూపాయల సరుకును సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా పట్టణాలకు చెందిన వ్యాపారులు సీక్రెట్‌గా నిషేధిత పొగాకు ఉత్పత్తులను కొన్ని పాన్‌షాప్‌లు, కిరాణా దుకాణాల నిర్వాహకులకు విక్రయిస్తున్నట్లు చెబుతున్నారు.

వయా జాతీయ రహదారులు, టోల్‌గేట్లు..

నిషేధిత పొగాకు ఉత్పత్తులు ఎక్కడో కారడవుల్లో తయారై నగరాలు, పట్టణాల్లోని వ్యాపారులకు చేరడం లేదు.. ఏకంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి జాతీయ రహదారి, టోల్‌గేట్లను దాటుకుంటూ వస్తోంది. ఈ నేపథ్యంలో నిషేధిత ఉత్పత్తులను వాహనాల్లో తరలిస్తుంటే కనిపెట్టే తనిఖీ, నిఘా వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గుట్కాలు, తంబాకు ప్యాకెట్లను వ్యాపారులు బస్తాల్లో నింపుకుని ఇన్నోవా, షిఫ్టు, షిఫ్టు డిజైర్, టాటా ఏస్ వంటి ప్రైవేటు వాహనాల్లో చుట్టు పక్క గ్రామాల్లోని తమ బంధువుల ఇళ్లకు చేర్చుతున్నారు. ఏ రోజుకారోజే తక్కువ మొత్తంలో పోలీసులకు చిక్కకుండా బయటకు తీయించి, తమ సేల్స్‌మెన్‌ల ద్వారా అమ్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దందాకు ఇన్నోవా వాహనాలను వాడుతున్నట్లు సమాచారం.

నకిలీ రాజ్యం.. ఆరోగ్యం పూజ్యం

- నిషేధిత పొగాకు ఉత్పత్తులనూ నకిలీల బెడద పట్టిపీడిస్తోంది. ప్రముఖ బ్రాండ్‌ల పేరిట నకిలీలను విక్రయిస్తున్నారు.
- ఖలేజా గుట్కా 90 పీసుల బాక్స్‌కు రూ.225 నుంచి రూ.230కి హోల్‌సేల్ బడా వ్యాపారులు దుకాణాదారులకు వేసేవారు. దీన్ని రిటైల్‌గా ఒక్క ప్యాకెట్‌కు రూ.2.50కు అమ్మేవారు. ఇదే బ్రాండ్‌లో నకిలీ ఖలేజా ప్యాకెట్లు వచ్చేశాయి. 90 పీసుల నకిలీ ఖలేజా ధర రూ.150కి అమ్మాల్సి ఉండగా వీటిని రూ.250కి దుకాణాదారులకు అమ్ముతున్నారు. వారు రిటైల్‌గా ఒక్క ప్యాకెట్ రూ.5 నుంచి ఇంకా ధర పెంచి ఇష్టారీతిన అమ్ముకుంటున్నారు.
- అంబర్ ప్యాకెట్ ఒకప్పుడు రూ.5 అమ్మే దుకాణాదారులు ఇప్పుడు రూ.15 నుంచి రూ.20 వరకు విక్రయిస్తున్నారు. 25 ప్యాకెట్లు ఉండే ఈ బాక్స్ ధర రూ.118 కాగా వ్యాపారులు రూ.500 తీసుకుని చిరువ్యాపారులకు అంట గడుతున్నారు.
- సాగర్ గుట్కాను వరంగల్ వ్యాపారులే ఇక్కడి వ్యాపారులకు సరఫరా చేస్తున్నారు. దీనిలోనే కొత్తగా అనేక పేర్లతో సుమారు 20కిపైగా రకాల గుట్కాలు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ధర కాస్త అటు ఇటుగా ఉన్నప్పటికి వీటిని తీసుకునే ప్రజల ఆరోగ్యాలకు తీవ్ర హాని కలుగుతోంది.

మొక్కజొన్న లారీ డ్రైవర్ అరెస్ట్



కేసముద్రంలో లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో అక్రమంగా మొక్కజొన్నలను విక్రయించేందుకు ప్రయత్నించిన ఏపీలోని గుంటూరు రాంరెడ్డినగర్ ఏటి అగ్రహారానికి చెందిన లారీ డ్రైవర్ అన్నవరపు భాస్కర్‌రావును సోమవారం అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ డీఎస్పీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు.

లారీని స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్ట్ చేసిన వ్యక్తిని చూపిన అనంతరం డీఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ నిందితుడు భాస్కర్‌రావుకు రెండు లారీలు ఉండగా అందులో ఏపీ 7 టీహెచ్ 1816 నెంబరు లారీని తానే స్వయంగా నడుపుతుంటాడు. ఏలూరు పట్టణంలోని విజయదుర్గ ట్రేడర్స్ ద్వారా అశ్వారావుపేటలోని కుంచం మల్లిఖార్జునరావు అనే వ్యక్తి 31టన్నుల 730 కిలోల మొక్కజొన్నలను అశ్వరావుపేట నుంచి నందిగామ మండలం పెద్దాపురంలో ఉన్న క్రక్స్ కంపెనీకి విక్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు భాస్కర్‌రావు లారీని రూ.18వేలకు అద్దెకు మాట్లాడుకుని ఈనెల 17న మొక్కజొన్నలను లోడ్ చేయించి పంపించాడు. అయితే అంతకుముందే భాస్కర్‌రావు తన లారీ నెంబరును ఏపీ 16 టీవీ 4593గా స్టిక్కర్ అంటించి తన పేరును జె.సుబ్బారావుగా వ్యాపారి వద్ద నమోదు చేయించాడు. లారీని పెద్దాపురానికి తీసుకువెళ్లకుండా తొర్రూరుకు తీసుకువచ్చాడు. ఇక్కడ సరుకును అమ్మేందుకు ప్రయత్నించగా సరుకు యజమానికి ఈ విషయం తెలిసి గుమస్తాను తొర్రూరుకు పంపించాడు. గుమస్తాను లారీలో ఎక్కించుకుని సరుకును మహబూబాబాద్‌వైపునకు తీసుకువెళ్తూ ఇనుగుర్తి వద్ద మూత్రం వస్తోందని చెప్పి గుమస్తా కిందికి దిగగానే లారీతో సహా పరారై కేసముద్రం మార్కెట్‌కు చేరాడు.

ఇదే విషయంపై సరుకు యజమాని కేసముద్రం పోలీస్‌స్టేషన్లో ఫిర్యా దు చేశారు. భాస్కర్‌రావు కేసముద్రం మార్కెట్‌లో సరుకు విక్రయించేందుకు బేరసారాలు చేస్తోంటే పోలీసులకు సమాచారం అంది పట్టుకున్నారు. గతంలో భాస్కర్‌రావు ఇదే విధంగా లారీలోని సరుకును విక్రయిస్తున్నక్రమంలో క్లీనర్‌తో గొడవ జరిగి జిల్లాలోని పెద్దవంగర సమీపంలో హత్య చేశాడు. ఈ కేసులో అరెస్టయి నెలరోజుల క్రితమే బెయిల్‌పై విడుదలయ్యాడు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ లింగయ్య, ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

క్వింటాన్నర బెల్లం, పటిక స్వాధీనం

నిందితులు పరార్



స్వాధీనం చేసుకున్న బెల్లం, పటికను చూపుతున్న పోలీసులు

కొత్తగూడ: కొత్తగూడ మండలంలోని బత్తులపల్లి శివారులో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న క్వింటన్నర బెల్లం, 5కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోకి అక్రమంగా బెల్లం వస్తుందన్న సమాచారంతో చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది నిఘా పెట్టారు. కాగా అనుమానస్పదంగా వస్తున్న ఆటోను నిలిపేందుకు పోలీస్‌లు ప్రయత్నించగా ఆపకుండా వేగంగా ముందుకు పోవడంతో అటవీశాఖ సిబ్బంది, పోలీసులు ఆటోను వెంబడించారు. దీంతో బత్తులపల్లి గ్రామ శివారులో ఆటోలోని వారు ఆటోను వదిలి అడవిలోకి పారిపోయారు. ఆటోను, బెల్లం, పటికను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరిలించి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సతీష్ తెలిపారు. ఎఫ్‌బీవో సూరయ్య, హెడ్ కానిస్టేబుల్ సదానందం, పోలీస్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కేజీ గంజాయి స్వాధీనం

మరిపెడ: కేజీ గంజాయిని స్వాధీనం చేసుకుని ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తొర్రూర్ ఎక్సైజ్ ఎస్సై స్వర్ణలత తెలిపారు. సోమవారం ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ఉల్లేపల్లి శివారు భూక్య తండాకు చెందిన భూక్య భద్రు మాలోతు తండా వద్ద ఉండగా అతనిని తనిఖీ చేయగా గంజాయి దొరికిందన్నారు.

పాఖాల వాగులో గల్లంతైన మహిళ మృతదేహం లభ్యం



కౌసల్య ఫైల్

గూడూరు రూరల్ : గూడూరు మండలం రాములుతండా శివారు చిర్రకుంటతండాకు చెందిన బానోత్ కౌసల్య (40) పాఖాల వాగులో గల్లంతై శవమై సోమవారం కనిపించింది. శనివారం ఉదయం పాఖాలవాగు అవతలి వైపున ఉన్న పొలంలో కలుపుతీయడానికి వెళ్లి తిరిగి సాయత్రం ఇంటికి వస్తుంది. ఈ క్రమంలో వాగు దాటేందుకు ప్రయత్నించగా కౌసల్య నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. కౌసల్య కప్పుకున్న ప్లాస్టిక్ కవర్ వాగొడ్డున తండావాసులు గుర్తించారు. వాగులో అమె కోసం రెండు రోజులుగా గాలింపు చేస్తుండగా సోమవారం గూడూరు పాకాల బ్రిడ్జి సమీపంలో కౌసల్య మృతదేహం లభ్యమైంది. కౌసల్య భర్త భంగ్యా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి శివారు పంతులు తండా దుర్గమ్మ ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు ఆలయ తలుపులు పగలగొట్టి హుండి ఎత్తుకెళ్లారని ఎంపీటీసీ రవి తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలోని హూండిని ఎత్తుకెళ్లి సమీప ఓ మామిడి తోటలో తాళం పగల గోట్టి హుండిలోని డబ్బులను దోచుకెళ్లారన్నారు. హుండీలో సుమారు లక్ష రూపాయలు ఉండొచ్చన్నారు.

వ్యకి ఆత్మహత్య



కృష్ణ ఫైల్

కేసముద్రం : మండలంలోని కోమటిపల్లిలో మద్యానికి బానిసైన పొలెపాక కృష్ణ(36) క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తున్న కృష్ణ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో గొడవపడి ఆదివారం సాయంత్రం ఊరి శివార్లలో క్రిమిసంహారక మందు తాగి ఇంటికి వచ్చి ఈ విషయాన్ని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆయన్ను వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి భార్య సుమలత, ముగ్గురు కుమారులున్నారు.

అంధ పాఠశాలకు మోడల్ విద్యార్థుల విరాళం

రూ.22వేల సేకరణ

కేసముద్రం : వరంగల్ శివనగర్‌లోని ఐరిస్ అంధ పాఠశాలకు మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు రూ.22,500ల విరాళం అందజేసినట్లు ప్రిన్సిపాల్ ఎమ్డీ.మస్లియోద్దీన్ తెలిపారు. సోమవారం సంస్థ ప్రతినిధులకు ఈ డబ్బులను అందజేయగా వారు విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మారగుండ్ల అనంతరాములు, గండి శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, ఐరిస్ సంస్థ ఛైర్మన్ సుల్తానాబేగం, వెంకటేష్, ఎం.శాంతికిరణ్, ఇ.ఉదయ్ పాల్గొన్నారు.

రేషన్‌షాపుల ద్వారా సరుకులను పంపిణీ చేయాలి

పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు నర్సక్క

మహబూబాబాద్ రూరల్ : రేషన్‌షాపుల ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు అగబోయిన నర్సక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సబ్సిడీ ఎత్తివేసి పేదలపై భారం మోపిందని ఆరోపించారు. పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలన్నారు. రేషన్‌షాపుల్లో బియ్యం, కిరోసిన్ తప్ప మిగతా వస్తువులు ఇవ్వడం లేదని, అవి అందక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే సబ్సిడీని ఎత్తివేస్తూ పేదలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రేషన్‌షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ సభ్యులు ఊకె పద్మ, జడ ఐలక్క, దనసరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సిబ్బంది కొరత

● ఇబ్బంది పడుతున్న రోగులు ● పట్టించుకోని పాలకులు



నెల్లికుదురు: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన సర్కార్ దవాఖానాలో సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో 40ఏళ్ల క్రితం నిర్మించిన పీహెచ్‌సీలో ఇప్పటికే అన్ని సౌకర్యాలు కల్పించారు. 24 గంటల ఆస్పత్రిగా కొనసాగుతున్నప్పటికీ పూర్తిస్థాయి వైద్యసిబ్బంది లేకపోవడంతో వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. 20 గ్రామపంచాయతీల పరిధిలో 63 వేల జనాభాకు ఒక పీహెచ్‌సీ మాత్రమే ఉంది. చుట్టు పక్కల గ్రామాలన్నీ మండల కేంద్రానికి 10 నుంచి 18 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో వైద్యం కోసం ఎంతో కష్టపడి రోగులు సుదూర ప్రాంతాల నుంచి ఆస్పత్రికి వచ్చినా వారికి సరియైన వైద్య సేవలు అందడంలేదు. మండలంలో 12 ఆరోగ్య ఉప కేంద్రాలున్నప్పటికీ ఏఎన్ఎంలు లేకపోవడంతో అవి నామమాత్రంగా కొనసాగుతున్నాయి. గ్రామాలలో టీకాలు వేయడానికి, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. మండలంలో మరో పీహెచ్‌సీ ఏర్పాటు చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినప్పటికీ నేటికి ఆ దిశలో కృషి చేయడంలేదని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ఉండాలి. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి విజయ్‌కుమార్ సుదీర్ఘ సెలవులో ఉన్నారు. దీంతో కేవలం ఒకే ఒక్క వైద్యాధికారిని జ్యోతి వైద్యసేవలు అందిస్తున్నారు. సిబ్బంది కొరత కూడా రోగులను వెక్కిరిస్తోంది. 1 ల్యాబ్ టెక్నీషియన్, 1 ఎల్‌డీ కంప్యూటర్, 1 స్టాఫ్‌నర్స్ లేక పోవడంతో రక్తపరీక్షలు చేయలేకపోవుతున్నారు. దీంతో రోగి లక్షణాలను నిర్ధారించలేక పోవుతున్నారు. కేవలం రోగి బాహ్య లక్షణాలను చూసి మందులు ఇస్తున్నారు. 5 మేల్ హెల్త్ అసిస్టెంట్, 10 మంది ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది తక్కువగా ఉండటంతో వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. అయినప్పటికీ వారికి మెరుగైన వైద్యసేవలు కరువవుతున్నాయి. ఇప్పటికైనా వైద్య సిబ్బందిని నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

108 వాహనంలేక ఇబ్బంది..

పీహెచ్‌సీలో 108 వాహనం లేక పోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఐదేళ్ల క్రితం పీహెచ్‌సీలో 108 ను ఏర్పాటు చేశారు. తర్వాత దానిని మరిపెడకు తరలించి ఇక్కడి ప్రాంత వాసులకు మొండి చేయి చూపారు. 108 లేకపోవడంతో ఆక్సిడెంట్లు, విషసర్పాల కాటుకు గురైనప్పుడు, గర్భిణులను ప్రసవాలకు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించడానికి తంటాలు తప్పడంలేదు. తొర్రూర్, కేసముద్రంలో ఉన్న 108 వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. 108ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

సీసలి టూ షిర్డి పాద్ర యాత్ర

దంతాలపల్లి: సమాజంలో మార్పును కోరుతూ షిర్డి సాయి బాబా భక్తుల చేస్తున్న పాదయాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం, సీసలి గ్రామం నుంచి 7గురు సభ్యులతో కూడిన ఈ బృందం ఈనెల 12న బయలు దేరారు. వీరు సెప్టెంబర్ 20న సాయి బాబా దివ్య దర్శనం చేసుకోనున్నారు. ఈ యాత్రలో భక్తులు బాబా, లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, సూరిబాబు, వెంకటనారాయణ, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జంగా పరామర్శ

తొర్రూరు(పెద్దవంగర): మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సారయ్య (76) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం డీసీసీబీ మాజీ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పెద్దవంగర కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు రవి, కుమార్, వెంకట్రామిరెడ్డి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల వాడకంపై విద్యార్థులచే ర్యాలీ

దంతాలపల్లి: మండలంలోని బొడ్లాడ యూపీఎస్‌లో సోమవారం విద్యార్థులచే మట్టి విగ్రహాల వాడకంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు మట్టి విగ్రహాలను పూజిస్తే నీటి కాలుష్యంతో పాటు వాతావరణ కాలుష్యంను నివారించినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామూర్తి, వీరయ్య, పాషా, సృజన్, క్రిష్ణ, హైమావతి పాల్గొన్నారు.

సిబ్బంది అంకితాభావంతో పని చేయాలి

ఓడీఎఫ్‌లో వెనుకంజపై జేసీ ఆగ్రహం

గ్రీవెన్స్‌సెల్‌లో 133 వినతుల స్వీకరణ



గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ తదితరులు

మహబూబాబాద్ టౌన్ : అంకితభావంతో పని చేస్తూ ప్రజల అభ్యున్నతికి సిబ్బంది కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.దామోదర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో 133 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా తెలుసుకుని పరిష్కార మార్గం చూపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే విధంగా అన్ని శాఖల అధికారులు చొరవచూపాలన్నారు. జిల్లాలో ఓడీఎఫ్‌ను సాధించడంలో 21 శాతంతో వెనుకంజలో ఉంటే అధికారులు ఎం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రతీ గ్రామ పంచాయతీ ఓడీఎఫ్ సాధించేలా మండల ప్రత్యేకాధికారులు బాధ్యత వహించాలన్నారు. అక్టోబర్ చివరి వరకు కొనసాగే హరితహారం ద్వారా నాటిన ప్రతీ మొక్కకు జియోట్యాగింగ్ ఏర్పాటు చేసి వాటిని పరిరక్షించాలన్నారు. హరిత దళాలకు వాటి నిర్వాహణ బాధ్యతలు అప్పగించాలన్నారు. మీజిల్స్, రుబెల్లా 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు హాస్టళ్ల, విద్యాలయాలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ సెంటర్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డాక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో వై. గణేష్, రాఘవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలోనే గిరిజన యూనివర్సిటీని నెలకొల్పాలి

బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం

మహబూబాబాద్ రూరల్ : జిల్లాకు మంజూరైన గిరిజన యూనివర్సిటీని భూపాలపల్లి జిల్లా ములుగు మండలానికి తరలిస్తే సహించేది లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీటీ.రాములు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మథర్‌థెరిస్సా సెంటర్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించి, ఎంపీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేల అసమర్థతతోనే మానుకోట జిల్లాకు వచ్చిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలిపోతుందని ఆరోపించారు. మానుకోట జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయకపోతే ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, మంద కృష్ణ, రాధాబాయిపటేల్, చుక్కల నరేష్, గువ్వ శ్రీకాంత్, పల్లె సందీప్, రమేష్ నాయక్, అఖిల్, మహేష్, రవిశంకర్, సాయి, విష్ణు, సురేష్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

మహబూబాబాద్ టౌన్: అత్యధికంగా గిరిజనులు నివసిస్తున్న మానుకోటలోనే గిరిజన యూనివర్సిటీని నెలకొల్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీని మానుకోటలో కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు మంత్రి చందులాల్, ఎంపీ సీతారాంనాయక్ చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ మానుకోటలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. మానుకోటలో యూనివర్సిటీని నెలకొల్పకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామునాయక్, చింతకుంట్ల యాకాంబ్రం, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, దాస్యం రాంమూర్తి, చింటకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, నారాయణ, సందీప్, శంకర్, కవిత, శ్రవన్, విజయలక్ష్మి, యాకమ్మ, పద్మ, భాగ్య, శారద, మాధవి, రవీందర్‌నాయక్, అనిల్, శ్రీను పాల్గొన్నారు.



మథర్‌థెరిస్సా సెంటర్‌లో దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నేతలు



సీపీఐ ఆధ్వర్యంలో...

మత్స్య కార్మికుల అభివృద్ధికి సహకారం

కలెక్టర్ ప్రీతీమీనా



కలెక్టర్ ప్రీతీమీనాకు వినతి పత్రం అందజేస్తున్న మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల నేతలు

మహబూబాబాద్ అగ్రికల్చర్: మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వారికి అందేలా పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ప్రీతీమీనా హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా కలెక్ట టర్ ప్రీతీమీనాకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ బాధ్యులు వినతి పత్రం అందజేశారు. దీంతో ఆమె మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన మత్స్య కార్మికులను సంఘాల్లో చేర్చుకోవాలని సూచించారు. చెరువులు నిండిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తహసీల్దార్లను ఆదేశించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు చెరువుల్లో చేపలు పట్టినప్పుడు ఫిష్ క్యాచెస్ రిజిస్టర్, అమ్మినపుడు సేల్స్ రిజిస్టర్లను రాయాలని చెప్పారు. ప్రతీ సంవత్సరం ఆయా సంఘాలు ఆడిట్ చేసుకోవాలని, వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై చేపపిల్లల సరఫరా చేస్తుందన్నారు. మధ్య దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి ఆంజనేయస్వామి, జిల్లా సహకార అధికారి ఇందిర, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మహబూబాబాద్
4
మహబూబాబాద్ । మంగళవారం 22 ఆగస్టు 2017
మహబూబాబాద్ । గూడూరు । కేసముద్రం । నెల్లికుదురు

అంధ పాఠశాలకు మోడల్ విద్యార్థుల విరాళం

రూ.22వేల సేకరణ

కేసముద్రం : వరంగల్ శివనగర్‌లోని ఐరిస్ అంధ పాఠశాలకు మండలంలోని కల్వల మోడల్ స్కూల్ విద్యార్థులు రూ.22,500ల విరాళం అందజేసినట్లు ప్రిన్సిపాల్ ఎమ్డీ.మస్లియోద్దిన్ తెలిపారు. సోమవారం సంస్థ ప్రతినిధులకు ఈ డబ్బులను అందజేయగా వారు విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మూరగుండ్ల అనంతరాములు, గండి శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, ఐరిస్ సంస్థ చైర్మన్ సుల్తానాబేగం, వెంకటేష్, ఎం.శాంతికిరణ్, ఇ.ఉదయ్ పాల్గొన్నారు.

రేషన్‌షాపుల ద్వారా సరుకులను పంపిణీ చేయాలి

పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు నర్సక్క

మహబూబాబాద్ రూరల్ : రేషన్‌షాపుల ద్వారా తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు అగబోయిన నర్సక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సబ్సిడీ ఎత్తివేసి పేదలపై భారం మోపిందని ఆరోపించారు. పెంచిన నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలన్నారు. రేషన్‌షాపుల్లో బియ్యం, కిరోసిన్ తప్ప మిగతా వస్తువులు ఇవ్వడం లేదని, అవి అందక నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే సబ్సిడీని ఎత్తివేస్తూ పేదలపై భారం మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రేషన్‌షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ సభ్యులు ఊకె పద్మ, జడ ఐలక్క, దనసరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో సిబ్బంది కొరత



● ఇబ్బంది పడుతున్న రోగులు ● పట్టించుకోని పాలకులు

నెల్లికుదురు: రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాల్సిన సర్కార్ దవాఖానలో సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో 40ఏళ్ల క్రితం నిర్మించిన పీహెచ్‌సీలో ఇప్పటికే అన్ని సౌకర్యాలు కల్పించారు. 24 గంటల ఆస్పత్రిగా కొనసాగుతున్నప్పటికీ పూర్తిస్థాయి వైద్యసిబ్బంది లేకపోవడంతో వైద్యసేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. 20 గ్రామపంచాయతీల పరిధిలో 63 వేల జనభాకు ఒక పీహెచ్‌సీ మాత్రమే ఉంది. చుట్టు పక్కల గ్రామాలన్నీ మండల కేంద్రానికి 10 నుంచి 18 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో వైద్యం కోసం ఎంతో కష్టపడి రోగులు సుదూర ప్రాంతాల నుంచి ఆస్పత్రికి వచ్చినా వారికి సరియైన వైద్య సేవలు అందడంలేదు. మండలంలో 12 ఆరోగ్య ఉప కేంద్రాలున్నప్పటికీ ఏఎన్‌ఎంలు లేకపోవడంతో అవి నామమాత్రంగా కొనసాగుతున్నాయి. గ్రామాలలలో టీకాలు వేయడానికి, ఆరోగ్య శిభిరాలు నిర్వహించడానికి సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. మండలంలో మరో పీహెచ్‌సీ ఏర్పాటు చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినప్పటికీ నేటికి ఆ దిశలో కృషి చేయడంలేదని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ఉండాలి. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి విజయ్‌కుమార్ సుదీర్ఘ సెలవులో ఉన్నారు. దీంతో కేవలం ఒకే ఒక్క వైద్యాధికారిని జ్యోతి వైద్యసేవలు అందిస్తున్నారు. సిబ్బంది కొరత కూడా రోగులను వెక్కిరిస్తోంది. 1 ల్యాబ్ టెక్నీషయన్, 1 ఎల్‌డీ కంప్యూటర్, 1 స్టాప్‌నర్స్ లేక పోవడంతో రక్తపరీక్షలు చేయలేకపోవుతున్నారు. దీంతో రోగి లక్షణాలను నిర్ధారించలేక పోవుతున్నారు. కేవలం రోగి బాహ్య లక్షణాలను చూసి మందులు ఇస్తున్నారు. 5 మేల్ హెల్త్ అసిస్టెంట్, 10 మంది ఏఎన్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది తక్కువగా ఉండటంతో వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. అయినప్పటికీ వారికి మెరుగైన వైద్యసేవలు కరువవుతున్నాయి. ఇప్పటికైన వైద్య సిబ్బందిని నియమించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

108 వాహనంలేక ఇబ్బంది..

పీహెచ్‌సీలో 108 వాహనం లేక పోవడంతో ప్రమాదాలు జరిగినప్పుడు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ఐదేళ్ల క్రితం పీహెచ్‌సీలో 108 ను ఏర్పాటు చేశారు. తర్వాత దానిని మరిపెడకు తరలించి ఇక్కడి ప్రాంత వాసులకు మొండి చేయి చూపారు. 108 లేకపోవడంతో ఆక్సిడెంట్లు, విషసర్పాల కాటుకు గురైనప్పడు, గర్భిణులను ప్రసవాలకు మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించడానికి తంటాలు తప్పడంలేదు. తొర్రూర్, కేసముద్రంలో ఉన్న 108 వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. 108ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

అభివృద్ధి పనుల లోపాలపై అఖిలపక్షం ఫిర్యాదు

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అభివృద్ధి పనుల్లో జరిగిన అవకతవకలపై తహసీల్దార్ యోగీశ్వర్‌రావుకు సోమవారం గ్రామ అఖిలపక్షం నాయకులు ఫిర్యాదు చేశారు. చెరువు శిఖం అక్రమణ, జీపీ ఆదాయం, పైపులైను ధ్వంసం, బావి, పైపులైను, విద్యుత్ దీపాలు, మోటార్ల రిపేర్లపై జరిగిన అవకతవకలను పేర్కొంటూ వాటిపై విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అఖిలపక్షం కన్వీనర్ తండా వెంకటేశ్వర్లు, కందాళ కృష్ణమూర్తి, నూకల వెంకటేశ్వర్లు, వి.వెంకట్‌రెడ్డి, కంచె వెంకన్న, ఎ.రమేష్, బట్టు వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం ప్రాథమిక పాఠశాలలో 70 మంది సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా షూ, సాక్స్‌లను సర్పంచ్ డాక్టర్ అల్లం రమ, మార్కెట్ వైస్ చైర్మన్ వోలం చంద్రమోహన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు నజీర్ అహ్మద్, సమితి జిల్లా కన్వీనర్ వోలం గోవర్ధనగిరి, గిరిధర్, సోమయ్య, జగదీష్, హెచ్‌ఎం పి.వెంకట్‌రెడ్డి, కె.నాగయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నెల్లికుదురు: మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ ఎమ్డీ నభీసాబ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్మ రేష్మకు కళాశాల స్నేహితులు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. నభీసాబ్ కుటుంబాన్ని అన్నివిధాల అదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సింగంశెట్టి వెంకన్న, పెరమాండ్ల యాదగిరి, పోరండ్ల వీరన్న, రుద్రారపు వెంకన్న, ముద్దసాని లక్ష్మీ రాజు, పెరమాండ్ల రమేష్ ,తల్లాడ కిషోర్, మాదాసు వీరన్న పాల్గొన్నారు.

సిబ్బంది అంకితాభావంతో పని చేయాలి

ఓడీఎఫ్‌లో వెనుకంజపై జేసీ ఆగ్రహం

గ్రీవెన్స్‌సెల్‌లో 133 వినతుల స్వీకరణ



గ్రీవెన్స్‌సెల్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జేసీ తదితరులు

మహబూబాబాద్ టౌన్ : అంకితాభావంతో పని చేస్తూ ప్రజల అభ్యున్నతికి సిబ్బంది కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.దామోదర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో 133 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గ్రీవెన్స్‌కు వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా తెలుసుకుని పరిష్కార మార్గం చూపాలన్నారు. పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించే విధంగా అన్ని శాఖల అధికారులు చొరవచూపాలన్నారు. జిల్లాలో ఓడీఎఫ్‌ను సాధించడంలో 21 శాతంతో వెనుకంజలో ఉంటే అధికారులు ఎం చేస్తున్నారని మండి పడ్డారు. ప్రతీ గ్రామ పంచాయతీ ఓడీఎఫ్ సాధించేలా మండల ప్రత్యేకాధికారులు బాధ్యత వహించాలన్నారు. అక్టోబర్ చివరి వరకు కొనసాగే హరితహారం ద్వారా నాటిన ప్రతీ మొక్కకు జియోట్యాగింగ్ ఏర్పాటు చేసి వాటిని పరిరక్షించాలన్నారు. హరిత దళాలకు వాటి నిర్వాహణ బాధ్యతలు అప్పగించాలన్నారు. మీజిల్స్, రుబెల్లా 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. వర్షకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేయాలన్నారు. ఎప్పటికప్పుడు హాస్టళ్లు, విద్యాలయాలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ సెంటర్లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో డాక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో వైవి. గణేష్, రాఘవేదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలోనే గిరిజన యూనివర్సిటీని నెలకొల్పాలి

బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం

మహబూబాబాద్ రూరల్ : జిల్లాకు మంజూరైన గిరిజన యూనివర్సిటీని భూపాలపల్లి జిల్లా ములుగు మండలానికి తరలిస్తే సహించేది లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీబీ.రాఘవులు హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మథర్‌థెరిస్సా సెంటర్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించి, ఎంపీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేల అసమర్థతతోనే మానుకోట జిల్లాకు వచ్చిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలిపోతుందని ఆరోపించారు. మానుకోట జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయకపోతే ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, మంద కృష్ణ, రాధాబాయిపటేల్, చుక్కల నరేష్, గువ్వ శ్రీకాంత్, పల్లె సందీప్, రమేష్ నాయక్, అఖిల్, మహేష్, రవిశంకర్, సాయి, విష్ణు, సురేష్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో...

మహబూబాబాద్ టౌన్: అత్యధికంగా గిరిజనులు నివసిస్తున్న మానుకోటలోనే గిరిజన యూనివర్శిటీని నెలకొల్పాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.అజయ్ డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్శిటీని మానుకోటలో కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించేందుకు మంత్రి చందులాల్, ఎంపీ సీతారాంనాయక్ చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ మానుకోటలో సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. మానుకోటలో యూనివర్శిటీని నెలకొల్పకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామునాయక్, చింతకుంట్ల యాకాంబ్రం, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, దాస్యం రాంమూర్తి, చింటకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, నారాయణ, సందీప్, శంకర్, కవిత, శ్రవన్, విజయలక్ష్మి, యాకమ్మ, పద్మ, భాగ్య, శారద, మాధవి, రవీందర్‌నాయక్, అనిల్, శ్రీను పాల్గొన్నారు.



మథర్‌థెరిస్సా సెంటర్‌లో దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నేతలు

సీపీఐ ఆధ్వర్యంలో...



మత్స్య కార్మికుల అభివృద్ధికి సహకారం

కలెక్టర్ ప్రీతిమీనా



కలెక్టర్ ప్రీతిమీనాకు వినతి పత్రం అందజేస్తున్న మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల నేతలు

మహబూబాబాద్ అగ్రికల్చర్: మత్స్య కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వారికి అందేలా పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ప్రీతిమీనా హామి ఇచ్చారు. సోమవారం జిల్లా కలెక్ట టర్ ప్రీతిమీనాకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘ బాధ్యులు వినతి పత్రం అందజేశారు. దీంతో ఆమె మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన మత్స్య కార్మికులను సంఘాల్లో చేర్చుకోవాలని సూచించారు. చెరువులు నిండిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తహసీల్దార్లను ఆదేశించారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు చెరువుల్లో చేపలు పట్టినప్పుడు ఫిష్ క్యాచెస్ రిజిష్టర్, అమ్మినపుడు సేల్స్ రిజిష్టర్లను రాయాలని చెప్పారు. ప్రతీ సంవత్సరం ఆయా సంఘాలు ఆడిట్ చేసుకోవాలని, వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం సబ్సీడీపై చేపపిల్లల సరఫరా చేస్తుందన్నారు. మద్య దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి ఆంజనేయస్వామి, జిల్లా సహకార అధికారి ఇందిర, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'ఎర్రసోమ్లా తండాను దుబ్బతండాలో కలుపొద్దు'

తొర్రూరు: తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చే క్రమంలో తొర్రూరు శివారులోని ఎర్రసోమ్లా తండాను దుబ్బతండాలో విలీనం చేయొద్దని ఎర్రసోమ్లా తండా వాసులు కోరారు. సోమవారం ఎంపీడీవో శ్రీనాధ్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరుకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎర్రసోమ్లా తండాను దుబ్బతండాలో కలుపడంతో మరో మూడు కిలోమీటర్ల దూరం పెరుగుతుందన్నారు. ఎర్రసోమ్లా తండాను యధావిధిగా తొర్రూరులోనే కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, రామచందర్, పూల, జీవిత, దస్రూ, అరుణ పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వొద్దు

తొర్రూర్ డీఎస్పీ రాజరత్నం



మరిపెడ కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో మాట్లాడుతున్న డీఎస్పీ

మరిపెడ: వినాయక చవితి, బక్రీద్ పర్వ దినాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటివ్వొద్దని తొర్రూర్ డీఎస్పీ రాజరత్నం అన్నారు. సోమవారం మరిపెడలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో మరిపెడ పోలీస్ సర్కిల్ పరిధిలోని సీరోలు, చిన్నగూడురు, మరిపెడలో ఉన్న హిందువులు, ముస్లీంలు, క్రైస్తవులతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల సభ్యులు గ్రామ పంచాయతీ, విద్యుత్ ఏఈ నుంచి అనుమతులు తీసుకుని అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. డీజేకు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనువాస్, ఎస్సై నరేష్, సర్పంచ్ పానుగోతు రాంలాల్, కుడితి మహేందర్‌రెడ్డి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మేన భిక్షపతి, వూరుగొండ శ్రీను, వుప్పల నాగేశ్వరరావు, తల్లాడ చంద్రమోహన్, మక్సూద్, రావుల సుమంత్‌రెడ్డి, లతీఫ్, హుస్సేన్, జహంగీర్ పాల్గొన్నారు.

జిల్లా సరిహద్దు బోర్డుల ఏర్పాటు

జిల్లా సరిహద్దు బోర్డులను ఏర్పాటు చేసినట్లు తొర్రూర్ డీఎస్పీ రాజరత్నం తెలిపారు. సోమవారం స్థానిక కాకతీయ కళా తోరణం వద్ద ఖమ్మం జిల్లా సరిహద్దులో మహబూబాబాద్ జిల్లా బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు సరిహద్దు ప్రాంతమైన మండలంలోని తానంచర్ల, రాంపూర్, పీసీ సర్కిల్ పరిధిలో దంతాలపల్లి, సీరోలులో బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీనువాస్, ఎస్సై ఎల్. నరేష్ పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న పెదగాని సోమయ్య

తొర్రూరు: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గతంలో అనేక మంది పోరాటాలను కొనసాగించి ప్రాణాలను కోల్పోయారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించడం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె కుమార్, అనుమాండ్ల ప్రదీఫ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జలగం వెంకన్న, అలిసేరి రవిబాబు, బొమ్మనబోయిన కుమార్, రాజ్‌కుమార్, రాము, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'నాటిన మొక్కలను కాపాడుకోవాలి'



మొక్కలు నాటుతున్న ఎంపీపీ సోమయ్య, సర్పంచ్ రాజేష్

తొర్రూరు: పాఠశాలల్లో నాటిన మొక్కలను విద్యార్థులు కాపాడుకోవాలని తొర్రూరు ఎంపీపీ కర్నె సోమయ్య, సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్ కోరారు. సోమవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల వద్ద కల్ప వృక్షం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో పచ్చదనాన్ని పెంచడానికి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మొక్కలను ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కల్పవృక్షం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు అనుమాండ్ల కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంబేద్కర్ కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను విరివిగా పెంచాలి

పట్టణ కేంద్రంలోని అభ్యాస్ ఇంగ్లీస్ మీడియం పాఠశాలలో సోమవారం హరితహారంలో భాగంగా ఎస్సై రమణమూర్తి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను బతికించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బందు శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ నరేష్‌రెడ్డి, అనపురం వెంకన్నగౌడ్, గ్రామ పోలీసు అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్సు పాస్ మేళా

మరిపెడ: మండల కేంద్రంలో ని బస్ స్టేషన్‌లో దివ్యాంగుల బస్ పాస్ మేళాను ఏర్పాటు చేసినట్లు తొర్రూర్ డిపో మేనేజర్ ఈసు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 21 నుంచి 25వరకు దివ్యాంగులకు బస్టాండ్‌లో పాస్ ఇన్‌చార్జి గు గ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు తెలిపారు.

అడ్మిషన్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ: మోడల్ స్కూల్‌లో ఇంటర్ ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానం చేపట్టినట్లు ప్రిన్సిపాల్ ఎలియట్ ప్రేమ్ తెలిపాడు. సోమవారం ఆయన మరిపెడలో మాట్లాడుతూ మొదటి సంవత్సరంలో వివిధ గ్రూప్‌లలో ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశానికి అవకాశం కల్పిస్తునట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 24 వరకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

'ఎమ్మార్ వ్యాక్సిన్‌పై నిర్లక్ష్యం వద్దు'

దంతాలపల్లి: ఈనెల 17 నుంచి ప్రారంభమైన మీజిల్ రుబెల్లా వ్యాక్సిన్‌పై వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని ఉమ్మడి జిల్లా ఎంఆర్ వ్యాక్సిన్ పరిశీలకుడు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇస్తున్న వ్యాక్సిన్ పనితీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొర్రూరు, మహబూబాబాద్ డివిజన్ పరిధిలోని 16 మండలాల్లో మొత్తం లక్ష75వేల మంది 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు గల పిల్లలున్నారన్నారు. సోమవారం కల్లా వైద్య సిబ్బంది 75వేల మందికి మీజిల్ రుబెల్లా వ్యాక్సిన్ ఇచ్చారన్నారు. ఈ నెల 27 వరకు 100 శాతం వ్యాక్సిన్ ఇచ్చేందుకు తమ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో బాలజానాయక్, వైద్యులు సీతారాంరాజు, అక్షయ్‌కుమార్, ఏఎన్ఎంలు కళావతి, స్వర్ణలత, కల్పన, సుభద్ర పాల్గొన్నారు.

తొర్రూరులో..

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని వికాస్ హై స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎమ్మార్ వ్యాక్సిన్ టీకాలను వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, హెల్త్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాజశేఖర్



తొర్రూరు: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా పట్టణ కేంద్రానికి చెందిన సోమ రాజశేఖర్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నారపు యాకయ్య, రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని బీసీలందరిని ఏకం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

తొర్రూరులో చెక్‌పోస్టు ఏర్పాటు

తొర్రూరు: ఈ నెల 25 నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సోమవారం పాల కేంద్రం సమీపంలో పోలీసులు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమణమూర్తి మాట్లాడుతూ నిరంతరం వాహనాల తనిఖీ నిర్వహించడంతో పాటు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘాను పెంచుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తాహెర్‌బాబా, సిబ్బంది పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడలకు అభ్యర్థుల ఎంపిక

దంతాలపల్లి: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడలకు అభ్యర్థుల ఎంపిక చేసినట్టు ప్రధానోపాధ్యాయుడు విధుమౌళి, పీడీ దస్రూ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు రేపోణి, కుమ్మరికుంట్ల, దాట్ల, పెద్ద ముప్పారం, ఉన్నత పాఠశాలల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనువాస్, వెంకటరత్నం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి దరఖాస్తుల పరిశీలన

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడెం శివారు పంతులు తండాలో సోమవారం గిర్దావర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మికి దరఖాస్తులను పరిశీలించి మొత్తం మండలంలోని 58 దరఖాస్తులకు త్వరలో ప్రభుత్వం ఇచ్చే సొమ్ము వారి వ్యక్తిగత ఖాతాల్లో జమా కానున్నయన్నారు.

'ఎస్సీ కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి'

తొర్రూరు: ఈ నెల 31లోగా ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు ఆయా గ్రామాల ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తొర్రూరు ఎంపీడీవో టి. శ్రీనాథ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 56 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. 18ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారు సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'షోయబుల్లాఖాన్ సేవలను ప్రభుత్వం గుర్తించాలి'

చిన్న గూడూరు: నిజాం నవాబు నిరంకుశాన్ని ఎండగట్టిన ఇమ్రోజ్ పత్రిక ఎడిటర్ షోయబబుల్లాఖాన్ సేవలను ప్రభుత్వం గుర్తించాలని మండల ప్రెస్ క్లబ్ నాయకులు షేక్ ముషీ బేగ్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ నిజాం పాలనను ఎండగట్టి ప్రజలను ఉత్తేజ పరచిన పాత్రికేయుడు షోయబుల్లాఖాన్‌ను రజాకార్లు దారుణంగా హత్య చేశారన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన వర్ధంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీపాల్, శ్రీను, క్రిష్ణ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ జోన్ స్థాయి క్రీడలు వాయిదా

తొర్రూరు: మండలంలోని కంఠాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నేటి నుంచి నిర్వహించాల్సిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జోన్ స్థాయి క్రీడోత్సవాలను వాయిదా వేస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ఐ జోన్ కార్యదర్శి పల్లె నర్సయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకరించాలని కోరారు.

విధుల్లో చేరిన తహసీల్దార్

దంతాలపల్లి: సెలవులపై వెళ్లిన తహసీల్దార్ పాటిబండ్ల సురేష్ బాబు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన కలెక్టర్ ప్రీతిమీనాను కలిసి తిరిగి బాధ్యతలను అప్పగించాలని కోరగా ఆమె అనుమతి ఇచ్చింది.

గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్



వీరారం శివారు దుబ్బతండాలో తీజ్ పండుగను నిర్వహిస్తున్న తండావాసులు

మరిపెడ: గిరిజన సంస్కృతికి ప్రతీక తీజ్ పండుగని జిల్లా సేవలాల్ సేన అధ్యక్షుడు ధరావత్ వెంకన్ననాయక్ అన్నారు. సోమవారం మండలంలోని వీరారం శివారు దుబ్బతండ, ఉల్లేపల్లి శివారు లూనవత్ తండాల్లో యువతులు గోధుమ నారును తలపై పెట్టుకుని సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీజ్ పండుగను ప్రభుత్వ పండుగగా గుర్తించాలన్నారు. బంజారాల సంస్కృతి, సంప్రదాయాలను కనుమరుగు కాకుండ సేవలాల్ సేన అన్నీ తండాల్లో పర్యటిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ నాయక్, రవి, నందు, సుభాష్, చంద్రశేఖర్, యువతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపుల నిర్వహించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శివరాజ్

మహబూబాబాద్ టౌన్: వర్షాకాలంలో ముందస్తు చర్య ల్లో భాగంగా గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాల ని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దార్ల శివరాజ్ డిమాండ్ చేశా రు. మానుకోటలో సోమవారం ఏర్పాటు చేసిన బీఎస్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో డయేరియా, టైఫాయిడ్, మలేరియా, డెంగీ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వారి కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయా లని కోరారు. ఈ సమావేశంలో గుగులోతు రమేష్, గుగు లోతు సుమన్, గాజుల నవీన్, బానోత్ వీరన్న, కిరణ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

జంతర్‌మంతర్ ధర్నాకు మానుకోట నేతలు



న్యూఢిల్లీకి చేరుకున్న జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోదండరాం, మానుకోట జేఏసీ చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్: దళిత, గిరిజనులపై దాడులు, తెలంగాణ రాష్ట్ర రాజధానిలో ధర్నాచౌక్ ఎత్తివేతను నిరసిస్తూ న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ధర్నాకు మానుకోట జిల్లా నుంచి జేఏసీ, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు తరలి వెళ్లారు. రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు మానుకోట జేఏసీ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ, నేతలు పిల్లి సుధాకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి నేతృత్వంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న స్వరాష్ట్రంలో అవేమి దక్కడం లేదన్నారు. ఈ నెల 23 వరకు ఢీల్లీలోని జంతర్‌మంతర్‌లో ధర్నాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలనను వ్యతిరేకించడంతో పాటు ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్న పాలకుల తీరును ఎండగట్టెందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో జింక్ సల్ఫేడ్ కొరత

మహబూబాబాద్ అగ్రికల్చర్ : జిల్లాలో జింక్ సల్ఫేడ్ కొరత ఏర్పడడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో వరి, మిర్చి పంటలకు ప్రస్తుతం జింక్ సల్ఫేడ్ అవసరముంది. మొక్కల్లో జింక్‌లోపం నివారించేందుకు జింక్ సల్ఫేడ్ వేస్తారు. సబ్సిడీపై లభించే జింక్ సల్ఫేడ్ జిల్లా, మండల వ్యవసాయ కార్యాలయాల్లో అందుబాటులో లేదు.

ఇద్దరు గుడుంబా నిందితుల బైండోవర్

మహబూబాబాద్ క్రైం: మహబూబాబాద్ పట్టణ శివారు ధర్మన్న కాలనీకి చెందిన బయ్య కృష్ణ, అమనగల్‌కు చెందిన నూనావత్‌రెడ్యా గతంలో గుడుంబా నిందితులు కాగా వారిని అదుపులోకి తీసుకుని స్థానిక డిప్యూటీ తహసీల్ధార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ రమేష్ తెలిపారు. ఒక్కొక్కరికి లక్ష రూపాయాల వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాయబారపు రవికుమార్, రమేష్ పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ జీపీ, మునిసిపల్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు రమేష్

మహబూబాబాద్ టౌన్ : స్వల్ప వేతనాలతో దీర్ఘకాలికంగా గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న తాత్కాలిక సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ జీపీ, మునిసిపల్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు సింగురమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టర్ ప్రీతిమీనాకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోహనాచారి, బోగ రమేష్‌చందర్, జి.ఉప్పలయ్య, నర్సింగ్, నరేందర్, దుంపటి శ్రీనివాస్, వెంకన్న, కనకలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'విద్యార్థులు క్రీడలలో రాణించాలి'

నెల్లికుదురు: విద్యార్థులు క్రీడలలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎస్సై గోదరి రాజు కుమార్ తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్‌జీఎఫ్ఐ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గుగులోతు రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టాఫీసు ముందు జీడీఎస్ ఉద్యోగుల ధర్నా

కేసముద్రం : పోస్టల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం (ఏఐజీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో కేసముద్రం సబ్‌పోస్టాఫీసు ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కేసముద్రం సబ్‌పోస్టాఫీసు పరిధిలో 26 మంది జీడీఎస్ ఉద్యోగులుండగా 20 మంది ఆరురోజులుగా సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చందా గోపి, గంట యాకాంబ్రం, శ్రీనివాసాచార్యులు, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న నిమజ్జనం చేయాలి

- గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసుల సూచనలు పాటించాలి
- డీఎస్పీ రాజమహేంద్రనాయక్



టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మండప నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

మహబూబాబాద్ క్రైం : జిల్లా కేంద్రంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు తొమ్మిది రోజుల పాటు పోలీసుల సూచనలు పాటించాలని డీఎస్పీ రాజమహేంద్రనాయక్ సూచించారు. జిల్లా కేంద్రంతో పాటు రూరల్ ప్రాంతాలకు చెందిన ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సెప్టెంబర్ 5న నిర్వహించుకోవాలన్నారు. టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్‌ల పరిధి నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీ నిర్వా టహకులు పోలీస్, మునిసిపాలిటీ, విద్యుత్‌శాఖ అనుమతులు పొంది వారి సూచనల మేరకు నడుచుకోవాలన్నారు. మండపాల వద్ద రాజకీయాలకు సంబంధించిన చర్చలు చేయవద్దన్నారు. టౌన్, పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో మండపాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని 11 రోజుల అనంతరం సెప్టెంబర్ 5న నిర్వహించుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐలు జబ్బార్, ముత్తులింగయ్య, ఎస్సైలు తిరుపతి, కమలాకర్, జితేందర్, నర్సయ్య, ఉత్సవ కమిటీ నిర్వహకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, మార్నేని రఘు, ముత్యం వెంకన్న, గర్రెపెల్లి వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, భూక్య ప్రవీన్, నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్‌తో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాలోని చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేయడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నివారించవచ్చని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ మల్లం రాజేష్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం 16,638 మందికి ఈ వ్యాక్సిన్ అందించినట్లు చెప్పారు. జిల్లాలో 17 పీహెచ్‌సీలు, అన్ని విద్యా సంస్థల్లో 275 మంది సిబ్బంది ద్వారా విద్యార్థులకు ఈ టీకాలు వేయించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి, హోలివర్డ్స్, మహర్షి విద్యాలయాలతో పాటు అన్ని విద్యాసంస్థల్లో వ్యాక్సిన్‌లు వేసినట్లు చెప్పారు. సోమవారం నాటికి 76546 మందికి వ్యాక్సిన్‌లు వేసినట్లు చెప్పారు.

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్ ఇవ్వాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

కేసముద్రం : మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ యోగీశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. మాజీ ప్రజాప్రతినిధులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గుగులోత్ దస్రూనాయక్, మండల కన్వీనర్ కన్నె యాకయ్య, జంగేటి కొమురయ్య, మాజీ ఎంపీపీ కంకల పద్మ, ఈరసాని వెంకట్‌రెడ్డి, అన్మనగంటి సూరయ్య, బండారు దయాకర్, జాటోత్ హరీష్‌నాయక్, దామెరకొండ ప్రవీణ్, పనికెర యాకమల్లు, ప్రసాద్, నాగేశ్వర్‌రావు, వీరునాయక్, సాలయ్య, వెంకన్న, దర్మా, కిష్టు పాల్గొన్నారు.

పత్తిని ఆశిస్తున్న గులాబిరంగు పురుగు

నివారణ చర్యలు చేపట్టాలి: చత్రునాయక్



అమనగల్‌లో పత్తి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్: జిల్లాలో పత్తి పంటకు గులాబిరంగు పురుగు ఆశిస్తుందని దాని నివారించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్ రైతులకు సూచించారు. అమనుగల్ సోమవారం పత్తి పంటను సందర్శించారు. ఈ సందర్భంగా గులాబి రంగు పురుగు నివారణకు ఎకురాకు ఫెరామోన్‌ట్రాప్‌లు 10చొప్పున అమర్చాలన్నారు. తెల్ల దోమ ఉధృతికి ఎకరానికి 10 పసుపు రంగు అట్టలను అమర్చడమే కాకుండా ఎసిపెట్ 1.5 గ్రాములు, వేపనూనే 10 మిల్లీ లీటర్లు ఒకలీటరు నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. ఆంత్రోక్నోస్ తెగుళ్ల నివారణకు కంపోనియన్ 2 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మానుకోట ఏడీఏ లక్ష్మీనారాయణ, ఏవోరామారావు, రైతులు పాలొన్నారు.

'విద్యావలంటీర్లను నియమించాలి'

నెల్లికుదురు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావలంటీర్లను నియమించాలని మార్కెట్ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 5 విద్యావాలంటీర్లు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీచేయాలన్నారు. విద్యావలంటీర్లు లేక పాఠ్యాంశాలు పూర్తికావడంలేదన్నారు. డీఈవో స్పందించి వెంటనే విద్యావలంటీర్లను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో మహేష్, ఎలకంటి గణేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వర్‌రావు



మట్టి విగ్రహాలను తయారు చేస్తున్న విద్యార్థులతో డీఈవో నాగేశ్వర్‌రావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో విద్యార్థులు ముందుండాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాగేశ్వర్‌రావు అన్నారు. జల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల తయారీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి నుంచి లభించిన వస్తువులను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి హాని తగ్గించవచ్చన్నారు. ప్రకృతిలో భాగమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను వినియోగించాలన్నారు. ఎన్‌జీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, విద్యార్థులకు మట్టి వినాయక తయారీ విగ్రహాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ సమన్వయకర్త వి.గురునాథరావు, ఏఎంవో వెంకటేశ్వర్లు, ఎంఈవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను వాడండి....

మహబూబాబాద్ టౌన్ : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలని టౌన్ సీఐ జబ్బార్ కోరారు. జిల్లా కేంద్రంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలపై సోమవారం ప్రచారం నిర్వహించారు. టౌన్ సీఐ జబ్బార్ మట్టివినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో ప్రతి ఇంట్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడిన విధంగానే మట్టివినాయక వినాయక విగ్రహాలను పెట్టి కాలుష్యాన్ని నివారించాలన్నారు. కార్యక్రమంలో జీవవైవిధ్య కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ నారాయణ, కమిటీ సభ్యుడు వెంకన్న, కనకలక్ష్మి పాల్గొన్నారు.



పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

కనీసవేతన చట్టాన్ని అమలు చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం వీరయ్య

మహబూబాబాద్ టౌన్: కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య కోరారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాధం భవన్‌లో సోమవారం మండ రాజన్న అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికుల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, వ్యవసాయ పనుల్లో ఐదారు గంటలు మాత్రమే పని చేయాలని సూచించారు. పెరుగుతున్న నిత్యావసర దరలకు అనుగుణంగా కార్మికులకు, కూలీలకు వేతనం చెల్లించాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలను నియంత్రిచడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. రోజుకు కనీస కూలీ రూ.350 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు వై.వెంకటయ్య, నక్క సైదులు, వంగూరి వెంకటేశ్వర్లు, పులి వెంకటేశ్వర్లు, గొల్లపల్లి కృష్ణ, యాదగిరి, శ్రీనివాస్, దేవయ్య, రాజన్న, రామకృష్ణ పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్
దేవి: గౌతమ్ నందా
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: ప్రతిక్షణం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ
అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్: లై, జయ జానకి నాయక
శ్రీదేవి మాల్: ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవి మాల్: నేనే రాజు నేనే మంత్రి

కాజీపేట
భవాని: జయ జానకి నాయక
శాంభవి: లై

● మహబూబాబాద్

మహబూబాబాద్
ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : లై
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం
మోహన్ : లై

మరిపెడ
వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్
శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు
రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాత పెన్షన్ విధానం సాధించి తీరుదాం

● సామూహిక సెలవులో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి ● ముఖ్యమంత్రి చేతుల్లో సీపీఎస్ ఉద్యోగుల భవితవ్యం ● టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ




సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్‌సీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ, సామూహిక సెలవు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

కలెక్టరేట్(వరంగల్ అర్బన్) : ప్రభుత్వ ఉద్యోగుల పట్ల పెనుభూతమై భయపెడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను తరిమికొట్టడానికి ప్రతీఒక్కరు కలిసి రావాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌సీపీఎస్‌ఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు సితప్రజ్ఞ అన్నారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. హన్మకొండలోని జడ్పీ సమావేశ మందిరంలో సోమవారం సెప్టెంబర్ 1 సామూహిక సెలవు కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సితప్రజ్ఞ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని సమష్టిగా సాధించి తీరుదామన్నారు. అయితే సీపీఎస్ నుంచి తప్పుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాస్తే సరిపోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాసే ఒక్క లేఖ సీపీఎస్ ఉద్యోగుల బతుకుల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. కేసీఆర్ చేతుల మీదుగానే మనం పాతపెన్షన్ విధానంలోకి మారాలని అన్నారు.మనం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమని ఆయన తేల్చి చెప్పారు.

ఈ సమస్య సెప్టెంబర్ 1, 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారిదే అనుకుని ఇతర ఉద్యోగులు భావించకూడదని సితప్రజ్ఞ అన్నారు. ఇది అందరి సమస్యగా భావించి మద్దతు ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 1, 2018 రోజు మళ్ళీ ఖిలాఫత్ దివాస్ జరుపుకునే పరిస్థితి రాకూడదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మనకోసం మనం ఒక్కరోజు సెలవు పెట్టాలని, ఇందుకోసం 40 ఉద్యోగ సంఘాలు సీపీఎస్ ఉద్యోగులకు మద్దతు ఇవ్వనున్నాయని తెలిపారు. సీపీఎస్‌లో వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందితే వారికి ఇంత వరకు పెన్షన్ లేదన్నారు. 200 మందికి పైగా మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ అమలుచేస్తున్న సమయంలోనే అప్పటి ఉద్యోగులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తే ఈ పరిస్థితి రాకపోయేదని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఏర్పడిందే టీఎస్‌సీపీఎస్‌ఈఏ అని అన్నారు. సీపీఎస్ ఉద్యమానికి నాయకులు లేరని, పాత పెన్షన్ విధానమే మన లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అయినా ప్రభుత్వాలు స్పందించకుంటే హైదరాబాద్‌లో సీపీఎస్ ఉద్యోగులు తమ కుటుంబాలతో సహా తరలివచ్చి జన జాతర జరుపుకుందామని అన్నారు. సీపీఎస్ రద్దు అయ్యేంత వరకు ఉద్యమం ఆపేది లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతీ ఉద్యోగికి విరమణ తర్వాత సామాజిక భద్రత ముఖ్యమన్నారు. అది సీపీఎస్‌లో లేదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఓరుగల్లు నుంచి ప్రారంభించబడిందని, ఇక్కడ మొదలయ్యే ప్రతీ ఉద్యమం తప్పకుండా విజయం సాధించి తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్, ఇతర నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకు సహకరించిన పార్టీలనే ఆదరిద్దామని తెలిపారు. లేనిపక్షంలో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన పార్టీలనే సమర్థిద్దామని, ఇలాగైతేనే మన డిమాండ్ నెరవేరుతుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పంటపొలంలో లభించిన చేపతో రైతు

తమ్మడపల్లిలో అరుదైన చేప లభ్యం

1.3మీటర్ల పొడవు..7.5కిలోల బరువు

జనగామ, ఆంధ్రజ్యోతి:జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో ఓ రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో సోమవారం 1.3మీటర్ల పొడవున్న అరుదైన చేప లభించింది. గ్రామానికి చెందిన దొమ్మాట రవీందర్ వ్యవసాయ క్షేత్రానికి దేవాదుల కాలువ ద్వారా నీటి ప్రవాహంలో ఈ చేప కొట్టుకువచ్చింది. ఇది సుమారు 7.5కిలోల బరువు ఉండగా గ్రామస్థులు ఆశ్చర్యంగా తిలకించారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు

సెప్టెంబర్ 1ని పెన్షన విద్రోహ దినంగా పాటించాలి

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్ : పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టిన సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు వి.సోమశేఖర్, టి.లింగారెడ్డి కోరారు. సీపీఎస్‌ను రద్దు చేయాలనే నినాదంతో హన్మకొండలోని వరంగల్ అర్బన్ జిల్లా డీఈవో కార్యాలయం ఎదుట సోమవారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలనే గోడపత్రికలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పులు, రాజ్యాంగ మౌలిక ధర్మాన్ని విస్మరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షన్ జమలను స్టాక్ మార్కెట్ పరం చేసి వారి కుటుంబాలకు సామాజిక భద్రత లేకుండా చేశాయని విమర్శించారు. పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికి నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సీపీఎస్ అంతం కోసం అన్నిఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సంఘటితంగా పోరాటాలు చేయాలని వారు కోరారు. సంఘాలకు అతీతంగా సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని వి.సోమశేఖర్,టి.లింగారెడ్డి కోరారు. సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వ వెంటనే రద్దు చేయాలని, లేదంటే అక్టోబర్‌లో సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు భోగేశ్వర్, వెంకట్‌రెడ్డి, సోమేశ్వర్, సంజీవరెడ్డి, రవీందర్‌రాజు, అశోక్, ఉప్పలయ్య, రఘువీర్, శ్రీనివాస్, లింగారావు, మనోజ్, ఆదిరెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, బ్రహ్మచారి, కృష్ణ, కరుణాకర్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్



మాట్లాడుతున్న విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్

మహబూబాబాద్ టౌన్ : విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం(టీఆర్‌వీకేఎస్) పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ. జాన్సన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం టీఆర్‌వీకేఎస్ సమావేశాన్ని డివిజన్ అధ్యక్షుడు పంజాల రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ 28 సంవత్సరాల తర్వాత విద్యుత్ శాఖలో వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి, ఆర్టీసీ తరహాలో ఎన్నికలు నిర్వహిస్తోందన్నారు. వచ్చే నెల 9న ఎన్నికలు ఉన్నందున సంఘాల నేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఆర్‌వీకేఎస్‌కు బల్బు గుర్తును కేటాయించారని పేర్కొన్నారు. టీఆర్‌వీకేఎస్ గెలుపుతోనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు కల్పించిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. రైతులకు నిరంతరాయంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌వీకేఎస్‌ను గెలిపించుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం రవీందర్‌రావును టీఆర్‌వీకేఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. సమావేశంలో రబ్బానీ, ఉదయ్‌భాస్కర్, నీలం శ్రీనివాస్, ప్రతాప్, డి.రవికుమార్, జంపిరావ్, వెంకన్న, సిహెచ్.వీరభద్రం, ఎమ్డీ.యాకూబ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భళా చిన్నారి..!

గిన్నిస్‌బుక్ రికార్డు కోసం

నిమిషంలో 81 దేశాలను గుర్తించిన చిరుతేజ్‌సింగ్ రాథోడ్

అభినందించిన జాయింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి




స్క్రీన్‌పై ప్రపంచ దేశాలను గుర్తిస్తున్న చిన్నారి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ చిన్నారి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించడం కోసం ఒక్క నిమిషంలో స్క్రీన్‌పై 81 దేశాలను గుర్తించింది. వివరాలిలా వున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్‌లో గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఎంపిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో నాలుగవ తరగతి చదువుతున్న భూక్య చిరుతేజ్‌సింగ్ రాథోడ్ తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ దేశాల అవుట్‌లైన్ మ్యాప్ ఆధారంగా నిమిషంలోనే 81 దేశాలను గుర్తించి అందరిని అబ్బురపరిచింది. చిన్నారి ప్రదర్శన వీడియోను ఢిల్లీలోని గిన్నిస్‌రికార్డు సంస్థ అధికారులు పరిశీలించి ఫలితాన్ని వెల్లడిస్తారని హాజరైన ప్రతినిధులు స్పష్టం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జేసీ కె.దామోదర్‌రెడ్డి చిన్నారిని అభినందించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అతిచిన్న వయస్సులోనే గిన్నిస్ రికార్డులో తన పేరును నమోదు చేసుకోవడం కోసం అత్యంత మేధా సంపత్తిని పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ భూక్య ఉమమురళీనాయక్, ఎంఈవో పూల్‌చంద్, హోంనారాయణలోయ, శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం తీగల జయలక్ష్మి, ప్రిన్సిపాల్ దాసరి మధు, ఏవో సుధాకర్, డీన్ లక్ష్మీనారాయణ, విద్యార్థిని తల్లిదండ్రులు కిరణ్‌సింగ్, వసంత పాల్గొన్నారు.

మాజీ మంత్రి సమ్మయ్య మృతి

పరకాల (వరంగల్ రూరల్ జిల్లా) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చుసమ్మయ్య(78) అనారోగ్యంతో సోమవారం హైదరాబాద్‌లో మరణించారు. వరంగల్ రూరల్ జిల్లా పరకాల పట్టణంలోని దళితవాడకు చెందిన బొచ్చు నర్సయ్య - కమలమ్మ దంపతులకు 1948లో సమ్మయ్య జన్మించారు. 10వ తరగతి వరకు పరకాలలోనే విద్యను అభ్యసించి హన్మకొండ, హైదరాబాద్‌లో ఎల్ఎల్‌బీ వరకు చదువుకున్నారు. ఈ క్రమంలో సమ్మయ్య ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 1977లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1978లో జరిగిన శాసనసభఎన్నికల్లో పరకాల నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ క్రమంలో రెండు పర్యాయాలు మంత్రిగా పరకాల షెడ్యూల్డ్ కులాల రిజర్వుడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సందర్భంలోనేఅప్పటి ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, భవనం వెంకట్రామ్ క్యాబినెట్‌లో పట్టుపరిశ్రమ శాఖ, మత్స్యశాఖ మంత్రిగా పనిచేశారు. 1985 ఉప ఎన్నికలో ఓటమి పాలయ్యారు. అలాగే సమ్మయ్య చాలాకాలం తర్వాత ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిషన్ సభ్యుడిగా కొనసాగారు. తదనంతరం సమ్మయ్య టీఆర్ఎస్‌లో చేరి ఇమడలేక..


బొచ్చు సమ్మయ్య (ఫైల్)

మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చి కొనసాగుతున్నాడు.

హన్మకొండలోని తన ఇంట్లో 15 రోజుల క్రితం సమ్మయ్య జారిపడగా తలకు బలమైన దెబ్బ తగిలింది.దీంతో కోమాలోకి వెళ్లిన సమ్మయ్యకు హన్మకొండలో ప్రాథమిక చికిత్స జరిపించి వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమ్మయ్య సోమవారం ఉదయం మరణించారు. సమ్మయ్య మృతితో పరకాల ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమ్మయ్యకు భార్య ప్రమీలతో పాటు కుమారుడు సృజయ్‌కిరణ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమ్మయ్య మృతి వార్త తెలుసుకున్న వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. అలాగే అధికారికంగా ఉత్తర్వులు అందిన వెంటనే తగిన ఏర్పాటు చేస్తామని పరకాల ఏసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపారు.

నేడు పరకాలలో అంత్యక్రియలు

స్వగృహమైన పరకాలలో మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నారు. కుమారుడు సృజయ్‌కిరణ్ సంగారెడ్డి జిల్లాలోని నారాయణకేడ్‌లో సివిల్ కోర్టు జడ్జిగా విధులు నిర్వహిస్తున్నాడు. తండ్రి మృతిపై పూర్తి సమాచారం అందకపోయేసరికి రావడం ఆలస్యం కావడంతో దహన సంస్కారాలను వాయిదా వేశారు.

పలువురి సంతాపం..

ఇదిలా ఉండగా సమ్మయ్య మరణం పట్ల మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొచ్చు కృష్ణారావు, గోల్కొండ సదానందం తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

భూపాలపల్లి డీఈవోగా వాసంతి



భూపాలపల్లి టౌన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖాధికారిగా వాసంతి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి రంజీవ్ ఆచార్య సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. వాసంతి తొలుత జిల్లాల విభజనలో భాగంగా కొత్తగా ఏర్పడ్డ మహబూబాబాద్ డీఈవోగా పని చేశారు. అనంతరం దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఈనెల 20న తిరిగి రిపోర్ట్ చేశారు. ఈ క్రమంలో ఆమెను భూపాలపల్లి డీఈవోగా నియమించినట్లు సమాచారం. భూపాలపల్లి జిల్లాలో మొదట సహదేవుడు రెగ్యూలర్ డీఈవోగా చేరి పలు ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై వెళ్లిన విషయం విదితమే. అనంతరం వరంగల్ రూరల్ డీఈవో నారాయణరెడ్డికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. నారాయణరెడ్డికి పనిభారం పెరిగిన నేపథ్యంలో ములుగు సబ్‌కలెక్టర్ గౌతమ్‌కు ఇన్‌చార్జీగా బాధ్యతలు అప్పగించారు. తాజాగా రెగ్యూలర్ డీఈవోగా వాసంతిని నియమించారు.

జిల్లా కోర్టులో ఉద్యోగాలకు రాత పరీక్ష

వరంగల్ లీగల్ : జిల్లా కోర్టులో వివిధ ఉద్యోగాలకు రాత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా జడ్జి ఇ.తిరుమలదేవి తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రకటన జారీ చేశారు. ఈ నెల 27న జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్ష ఉంటుందని, పరీక్షా కేంద్రాన్ని వరంగల్ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 9 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు 2,513 మంది పరీక్షకు హాజరవుతున్నారని న్యాయమూర్తి తెలిపారు. అదే విధంగా సెప్టెంబర్ 3న జరిగే ఎగ్జామినర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లకు, సెప్టెంబర్ 10న జరిగే టైపిస్ట్, కాపీయిస్ట్‌కు జిల్లా కోర్టు ఆవరణలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జడ్జి తెలిపారు. రెండు ఎగ్జామినర్ల పోస్టులకు 111 మంది అభ్యర్థులు, రెండు ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులకు 49 మంది, మూడు టైపిస్ట్ పోస్టులకు 86 మంది, ఆరు కాపీయిస్ట్ పోస్టులకు 107 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కాగా 2013లో జారీ అయిన ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్‌ను అనుసరించి ఈ నియామకాలు చేపట్టినట్లు జిల్లా జడ్జి ఇ.తిరుమలదేవి తెలిపారు.

శ్రీలంక టీ20 క్రికెట్‌కు చింతపల్లి రాకేష్



కురవి(మహబూబాబాద్ జిల్లా) : కురవి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల రాకేష్ శ్రీలంకలో జరిగే అంతర్జాతీయ టీ20 క్రికెట్‌కు ఎంపికయ్యాడు. రాకేష్ సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీలంకకు వెళ్లాడు. శ్రీలంకలోని కొలంబో వెల్లెస్లా క్లబ్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జరగనుంది. ఇండియా, పాకిస్తాన్, శ్రీలంక జట్లు టోర్నీలో తలపడనున్నాయి. హైదరాబాద్‌లో ఇంటర్ పూర్తి చేసిన రాకేష్ క్రికెట్‌లో తన ప్రతిభతో జూనియర్స్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు. హైదరాబాద్‌లోని జింఖాన క్రికెట్ స్టేడియంలో పూర్తి స్థాయి శిక్షణ తీసుకుంటున్నారు. రాకేష్ అంతర్జాతీయ టోర్నీకి ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు రంగన్న-తారతో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాలి

వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు రామాచారి

వెంకటాపురం(రామప్ప) : ప్రాచీన ఆలయాలను కాపాడుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రామాచారి అన్నారు. జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలం పాలంపేట గ్రామంలో రామప్ప దేవాలయం ప్రాకారం కూలిన ప్రాంతాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన శిల్పసంపదను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. 800 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్ప దేవాలయంతో పాటు ఉప ఆలయాలను పరిరక్షించాలని కోరారు. ఈ దిశగా పురావస్తుశాఖ అధికారులు పట్టించుకోవాలన్నారు. అధికారుల తీరుతో ఇప్పటికే ఎన్నో ఆలయాలు శిథిలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పునరుద్ధరణ పేరుతో ఆలయాలను విప్పి కుప్పపెట్టారని తెలిపారు. ఇప్పటికైనా స్పందించి ఆలయాల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని రామాచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి బండి చక్రపాణి, నాయకులు కన్నం వెంకటేశ్వర్లు, భజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు పునీత్‌రావు, మొగిలి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త

నర్సంపేట పట్టణంలో ఘటన

దారుణానికి ఒడిగట్టిన భర్త సంపత్


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ దేవేందర్‌రెడ్డి, తల్లి మృతితో రోదిస్తున్న కూతురు

నర్సంపేట టౌన్ (వరంగల్ రూరల్ జిల్లా): జీవితాంతం తోడుగా ఉండాల్సిన భర్త ఆమె పాలిట కాలయముడయ్యాడు. ఎదురించలేని నిస్సహాయ స్థితిలో ఉన్న భార్య తలపై రోకలిబండతో కొట్టి చంపిన సంఘటన నర్సంపేట పట్టణంలో సోమవారం జరిగింది. మృతురాలి తండ్రి వివరాల ప్రకారం... ఖానాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన గోక నర్సయ్య-సారమ్మ దంపతుల కూతురు మమత(36)కు చెన్నారావుపేట మండలం గురిజాలలోని పర్స సంపత్‌తో 18ఏళ్ల క్రితం వివాహమైంది. సంపత్ నర్సంపేట నగర పంచాయతీ ఎదురుగా వాచ్ సెంటర్‌ను నిర్వహిస్తుండగా హనుమాన్ టెంపుల్ వెనుక వీధిలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్నాడు. వీరికి సాయికృష్ణ(17), స్వాతి(13) పిల్లలు ఉన్నారు. ఆరు సంవత్సరాల క్రితం సంపత్ ఓ మహిళతో వివాహేతరసంబంధం ఏర్పర్చుకొని మద్యానికి బానిసయ్యాడు. రోజు ఇంటికి తాగి వచ్చి భార్యతో గొడవ పడడంతో పంచాయితీలు నిర్వహించినా మార్పు రాలేదు. విసిగిపోయిన మమత పోలీసులను ఆశ్రయించగా కోర్టులో కేసు నడుస్తుంది. నాటి నుంచి కుటుంబాన్ని వదిలి సంపత్ వేరే ఇంట్లో ఉంటూ అప్పుడప్పుడు ఇక్కడికి వస్తుండేవాడని మమత తండ్రి రోదిస్తూ తెలిపారు. సంపత్ తన కుమారుడు సాయికృష్ణను నెల రోజుల క్రితం హైదరాబాద్‌కు తీసుకెళ్లి అక్కడే ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం నర్సంపేటకు చేరుకున్న సంపత్ భార్య మమత వద్దకు వెళ్లాడు. గొడవ పడిన సంపత్ రోకలిబండతో మమత తలపై కొట్టి చంపి పరారయ్యాడు. స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన కూతురు స్వాతి తలుపులు తెరిచి చూడగా రక్తపు మడుగులో పడి ఉన్న తల్లిని చూసి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ సీఐ దేవేందర్‌రెడ్డి, ఎస్సై నాగ్‌నాథ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

వడలుతున్న పత్తి మొక్కలు

రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి


రైతులకు సూచనలిస్తున్న డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఉమారెడ్డి

వరంగల్ అర్బన్ అగ్రికల్చర్ : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పత్తి, మొక్కజొన్న, వరి, అపరాల పంటలకు చాలా మేలు జరిగినప్పటికి అక్కడక్కడ పత్తి చేలలో మొక్కలు వడులుతున్నట్లు డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి తెలిపారు. ముఖ్యంగా బరువైన నేలల్లో పత్తి మొక్కలు వడలిపోతున్నట్లు చెప్పారు. పత్తి పంటను సోమవారం సందర్శించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. తేమశాతం ఎక్కువగా ఉండి గాలి ప్రసరణ లేక పోషకాల లభ్యత కొరవడడం లాంటి సమస్యల వల్ల తాత్కాలికంగా పత్తి మొక్కలు వడలుతున్నట్లు కనిపిస్తుందని వివరించారు. వర్షాలు తగ్గగానే నేల ఆరిన వెంటనే మామూలు స్థితికి చేరుకుంటాయని ఆయన తెలిపారు. దీనిని తెగులుగా భావించి రైతులు ఆందోళన చెంది అనేక రకాల మందులను పిచికారి చేస్తున్నారని, అది తేమ, నేలకు సంబంధించిన సమస్య అయినందున ఎండలు వచ్చే వరకు ఆగితే సరిపోతుందని తెలిపారు. మొక్క బలహీన పడకుండా ఉండేందుకు లీటరు నీటికి 10 గ్రాముల చొప్పున 19..19..19.. మూడు గ్రాములు ఆగ్రోమిన్ వంక్స్, ఒక గ్రాము కార్బండిజం కలిపి మొక్కలపై పిచికారి చేయాలని ఉమారెడ్డి తెలిపారు. చేను మొత్తం కాకుండా అక్కడక్కడ పత్తి మొక్కలు వడిలినట్లయితే లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజంను కలిపి మొక్క మొదట్లో స్ప్రే చేస్తే సరిపోతుందని తెలిపారు. పత్తిలో పిండినల్లి ఆశించినట్లయితే ప్రొఫెనోపాస్ 15 లీటర్ల నీటికి సుమారు 5 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. తామర పురుగులు, తేనుబంక లాంటి రసం పీల్చే పురుగుల నిర్మూలనకు లీటరు నీటికి 2మి.లీ. ఫిఫ్రోనిన్ లేదా 1.5గ్రాముల ఎసిఫేట్ లాంటి మందులను, పచ్చదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 800 గ్రాముల ఫ్లోనికామిడ్‌ను పిచికారి చేయాలని తెలిపారు. గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువగా లేనందున అనవసరంగా మందులు పిచికారి చేయనక్కర లేదన్నారు. దానికి బదులు వేపనూనె 5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనికోఆర్డినేటర్ ఉమారెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కురవి: మండల కేంద్రంలోని కాంపెల్లి శివారు సక్రాంనాయక్ తండా పక్కన మూడు గుడిసెల తండా వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మంకు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. సీరోలు ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మహబుబాబాద్ నుంచి చంద్రశేఖర్ తన ద్విచక్రవాహనంపై ఖమ్మంకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో చంద్రశేఖర్ పడిపోగా, తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఏదైనా వాహనం చంద్రశేఖర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిందా? లేక తానే కిందపడి పోయాడా? తేలాల్సి ఉందని ఎస్సై పేర్కొన్నారు.

భక్తితో ముత్యాలమ్మకు బోనాలు



కురవిలో బోనాలు సమర్పించి మొక్కులు అప్పజెప్పుతున్న మహిళలు

- శ్రావణ మాసం చివరి అమావాస్య బోనం కురవి ప్రత్యేకత
- క్రూరదృష్టి నుంచి రక్షించాలని మొక్కులు

కురవి : అమావాస్య అమ్మవారికి ఇష్టమైన రోజు...అందునా శ్రావణ మాసం చివరి అమావాస్య ముత్యాలమ్మకు అత్యంత ప్రీతివంతమైన రోజు. మండలకేంద్రమైన కురవిలో శ్రావణమాసం చివరి అమావాస్య రోజున ముత్యాలమ్మకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. దీనినే పొలాల అమావాస్య అని సైతం అంటారు. ముత్యాలమ్మకు ఒంటినిండా కళ్లు ఉంటాయి కాబట్టి ఆమెకు సహస్రాక్షి అని కూడా పేరు. ఉదయం నుంచే మహిళలు ముత్యాలమ్మకు భోనాలు సమర్పించి, కోళ్లను, మేకలను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాలను, అందులోని కుటుంబాలను చల్లగా రక్షించేందుకు గ్రామదేవత అయిన ముత్యాలమ్మకు భోనాలు సమర్పించారు. సాయంత్రం మహిళలు ఊరేగింపుగా వెళ్లి బోనాలు సమర్పించారు. ముత్యాలమ్మ ఆలయాల్లో శాలి వాహనులు పూజారులుగా వ్యవహరించారు.

'బడి మానివేసిన పిల్లలను పాఠశాలకు పంపండి'

గంగారం: ఉన్నత చదువులు అభ్యసించడారికి ఆర్థికంగా వెనుకబడి బడి మానివేసిన చిన్నారులను తల్లిదండ్రులు బాధ్యతగా కస్తూర్భాగాంధీ పాఠశాలకు పంపాలని గంగారం ఇన్‌చార్జ్ ఎంఈవో లక్ష్మీనారాయణ కోరారు. ఏజన్సీ ప్రాంతమైన గంగారం మండలంలో ప్రభుత్వం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన కేజీబీవీ చదువు మానేసిన గిరిజన చిన్నారులను చేర్చుకుంటున్నామని తెలిపారు.

తపాల ఉద్యోగుల సమ్మె

కొత్తగూడ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా గ్రామీణ తపాల ఉద్యోగుల డిమాండ్‌లను అమలు చేయాలన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు ఎనిమిది గంటలు పని కల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్నారు. పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. టార్గెట్‌ల పేరుతో తపాల ఉద్యోగులను బలవంతం చేయడం ఆపివేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్డీ ఖాదర్ హుస్సేన్, యాదగిరి, వెంకన్న, వీరన్న, అంజయ్య పాల్గొన్నారు.

మైనారిటీ పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం

కొత్తగూడ: వరంగల్ రూరల్ జిల్లాలోని మహేశ్వరంలో దారుల్ ఉల్ ఉలూమ్ పాఠశాలలో చదువుతున్న పేద మైనారిటీ విద్యార్థులకు మండలంలోని మజీద్ ఏ అర్ఫాత్ ఆధ్వర్యంలో రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు ఎమ్డీ అజ్మీర్‌పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పొదుపు ద్వారా అభివృద్ధి సాధించండి'

బయ్యారం : పొదుపు ద్వారా మహిళలు అభివృద్ధి సాధించాలని డీఆర్డీఏ ప్రాజెక్టు మేనేజర్లు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌లు గ్రామ సమాఖ్య మహిళలకు సూచించారు. సోమవారం బయ్యారంలోని ఐకేపీ కార్యాలయంలో ఉషోదయ మండల సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పీఎంలు నాయకత్వ మార్పిడితో పాటు 100శాతం సీఐఎఫ్, రికవరి, సంఘం ద్వారా రుణం పొందిన సభ్యులు తప్పనిసరిగా తిరిగి చెల్లించాలని సూచించారు. సమావేశంలో ఐకేపీ ఏరియా కోఆర్డినేటర్ (ఏసీ) చంద్రకళ, ఏపీఎం తిర్మల్‌సింగ్, ఉషోదయ మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయ, గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

రాజు తండాలో వైభవంగా తీజ్

డోర్నకల్ : మండల కేంద్రం శివారు రాజుతండాలో సోమవారం గిరిజనులు తీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంచెను ఏర్పాటు చేసి బుట్టలో గోధుమలు పోసి తొమ్మిది రోజుల తర్వాత ఆ బుట్టలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేస్తారు. కార్యక్రమంలో సర్పంచ్ దారావత్ రాంబాయి, శంకర్, ఎంపీటీసీ అచ్చమ్మ, భావ్ సింగ్ పాల్గొన్నారు.



తీజ్ వేడుకలను నిర్వహిస్తున్న గిరిజన మహిళలు

గంగారంలో భూసార పరీక్షలు ప్రారంభం

గంగారం: ఎట్టకేలకు గంగారం మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో భూసార పరీక్షలు ప్రారంభమైయ్యాయి. దీంతో గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయా మండలాలలోనే వ్యవసాయ శాఖ అధికారులు రైతుల సమక్షంలోనే భూసార పరీక్షలు నిర్వహించాలని లక్షల విలువైన భూసార పరికరాలను ప్రభుత్వం ఆరుమాసాల క్రితమే పంపిణీ చేసింది. వేసవిలో రైతుల భూముల నుంచి సేకరించిన మట్టి నమునాలకు పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంచడంతో రైతులకు ఊరటనిచ్చింది.



భూసార పరీక్షలు చేస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

డోర్నకల్ : మైనార్టీ సంక్షేమానికి రాష్ట ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనిస్తుందని డోర్నకల్ ఎంపీడీవో చలపతి అన్నారు. డోర్నకల్ మండలం జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్‌కు 2017-18 సంవత్సరానికి క్రిస్టియన్, మైనార్టీ కార్పొరేషన్ కింద రెండు యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. అర్హులైన నిరుద్యోగ యువతీయువకులు రుణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

తెలంగాణ జాగృతి మండల కో కనన్వీనర్‌గా మహేష్

కురవి: తెలంగాణ జాగృతి కురవి మండల కో కన్వీనర్‌గా చింతపల్లి గ్రామానికి చెందిన జెర్రిపోతుల మహేష్‌ను నియమించినట్లు జిల్లా అద్యక్షుడు గునిగంటి కమలాకర్ తెలిపారు. మహేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'లక్ష్యాన్ని పూర్తి చేయాలి'

బయ్యారం : అనుకున్న లక్ష్యానికి హరితహారం, ఐహెచ్ఎల్స్ కార్యక్రమాలను పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రామాచారి సూచించారు. బయ్యారం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం హరితహారం, మరుగుదొడ్ల నిర్మాణంపై వివిధ శాఖల అధికారులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. మండలానికి ఇచ్చిన 4.40లక్షల మొక్కల టార్గెట్‌ను అనుకున్న లక్ష్యానికి పూర్తిచేయాలన్నారు.

'గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి'



డోర్నకల్ సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రాజయ్య

డోర్నకల్ : ఈ నెల 25వ తేదీన జరుగనున్న వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు డోర్నకల్‌లో గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు పోలీస్‌శాఖ అనుమతితో పాటు ఇతర శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలని డోర్నకల్ సీఐ రాజయ్య తెలిపారు. డోర్నకల్ గణేష్ నిర్వహణ కమిటీ, పట్టణ ప్రజలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. పట్టణంలో మండపాలు ఏర్పాటు చేసుకునే వారు మైక్, విద్యుత్‌శాఖ అనుమతులు తప్పనిసరి అని చెప్పారు. నిమజ్జనం రోజు ఊరేగింపులో డీజేలను పర్మిషన్ లేకుండా పెడితే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొత్త రాంబాబు, వాజీద్, రజాలీ, జయరామ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: వినాయక చవితి ఉత్సవాల్లో నిర్వాహకులు నిబంధనలు పాటించాలని గార్ల ఎస్సై సీహెచ్ వంశీధర్ సూచించారు. సోమవారం స్థానిక పీఎస్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే గణేష్ చవితి ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగేలా నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు. విగ్రహాల ఏర్పాటు ప్రజలకు ఆటంకం కల్గించే ప్రదేశాల్లో పెట్టకూడదన్నారు. నిబంధనలను ఉల్లఘించి ప్రశాంత వాతావరణానికి భంగం కల్గిస్తే క్రిమినల్ చర్యలకు వెనుకాడమని ఎస్సై వంశీధర్ హెచ్చరించారు.

గంగారంలో..

గంగారం: ప్రశాంతమైన వాతావరణంలో వినాయకుడి పూజలు నిర్వహించాలని స్థానిక ఎస్సై బాలకృష్ణ గ్రామస్థులను కోరారు. ఈ మేరకు సోమవారం గంగారంలో విఘ్నేశ్వర ఆలయ కమిటీ నిర్వాహకులతో మాట్లాడారు. నవరాత్రులు కూడా వివాదాలకు దూరంగా భక్తితో స్వామి వారి పూజలు జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజుకూడా వివాదాలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ వసంత, బీ. యాదగిరి, బీ. వెంకటయ్య, పీబీ శ్రీనివాస్, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఐస్-స్కేటింగ్ రజత పతక విజేత శ్రీహాన్‌కు సన్మానం

కురవి : ఢిల్లీలోని గుర్గావ్‌లో ఇటీవల జరిగిన సబ్ జూనియర్ ఐస్-స్కేటింగ్ జాతీయ స్థాయి పోటీల్లో రజత పతకం సాధించిన పుప్పాల శ్రీహాన్‌ను కురవి మండలం తిర్మలాపురం గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం గుగులోతు వెంకన్న మాట్లాడుతూ చిన్నతనంలోనే జాతీయ స్థాయి పతకం సాధించిన శ్రీహాన్ భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ కల్లెపు కృష్ణ, ఉపసర్పంచ్ కల్లెపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'




డోర్నకల్‌లో ర్యాలీ చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

డోర్నకల్ : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డోర్నకల్ గాంధీసెంటర్‌లో భవన నిర్మాణ కార్మికుల సంఘ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇల్లు కట్టుకునే వారికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు అందజేశారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, రాజు, రాము పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: ఇసుకపై ఆంక్షలను ఎత్తివేసి ప్రభుత్వ భవన నిర్మాణ పనులను అప్పగించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం గార్లలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు రజాలీ, జడ శ్రీను, మౌలానా, సత్యం, నర్సింహరావు, రవీందర్, యాదగిరి, ఏసు, వీరయ్య, నాగరాజు పాల్గొన్నారు.



కాకతీయ యూనివర్సిటీకి కొత్త కళ

- 'న్యాక్'ను మెప్పించేందుకు కసరత్తు
- 'ఏ ప్లస్' గ్రేడ్ సాధనే లక్ష్యంగా సన్నద్ధత
- రూ.3 కోట్లతో వర్సిటీ భవనాలు, రోడ్ల మరమ్మతులు
- ప్రగతి నివేదికలతో అన్ని విభాగాలు సిద్ధం

❑ హన్మకొండ, ఆంధ్రజ్యోతి

నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్(న్యాక్) రాక కోసం కాకతీయ విశ్వవిద్యాలయం వేయికళ్లతో ఎదురుచూస్తోంది.. ఈనెల 28 నుంచి 30 వరకు న్యాక్ బృందం పర్యటన కొనసాగనున్న నేపథ్యంలో కేయూ క్యాంపస్, దాని అనుబంధ కళాశాలల్లోని బోధన, బోధనేతర విభాగాలన్నీ అప్రమత్తమయ్యాయి.. న్యాక్ ప్రతినిధులకు సమర్పించేందుకుగానూ ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవడంలో ఆయా విభాగాధిపతులు నిమగ్నమయ్యారు.. గతంలో రెండుసార్లు న్యాక్ కేయూను సందర్శించి వరుసగా బీ ప్లస్, ఏ గ్రేడ్‌లను ఇచ్చింది. ఈసారి ఏ ప్లస్ గ్రేడ్ వరించాలని ఆశిస్తున్నారు.

ఆ మూడు రోజులు కీలకం..

న్యాక్ బృందం వరంగల్‌లో పర్యటించేది మూడు రోజులే(ఈనెల 28 నుంచి 30 వరకు). ఈ వ్యవధిలోనే కేయూ పరిధిలోని అన్ని కాలేజీలను, క్యాంపస్‌లోని అన్ని విభాగాలను, గ్రంథాలయాలను, క్రీడా విభాగాల్ని, ఇతర సెంటర్లను బృందం ప్రతినిధులు తనిఖీ చేస్తారు. వాటి పనితీరును అధ్యయనం చేస్తారు. నిర్వహణ సంబంధిత సమాచారాన్ని సేకరిస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేయూలోని అన్ని విభాగాలు తమ ప్రగతి, సాధించిన రికార్డులు, విజయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో సన్నద్ధం అవుతున్నారు. తమ కరికులం(సిలబస్) పరిశోధన, ప్రాజెక్టులు, నిర్వహించిన సదస్సులు అందుకున్న అవార్డులు, విద్యార్థులు సాధించిన విజయాలు, అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలపై న్యాక్‌కు వివరించేందుకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లను ఇప్పటికే సిద్ధం చేసుకోవడం విశేషం. వివిధ విభాగాల అధిపతులకు ఇప్పటికే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై మాక్ రిహార్సల్స్ కూడా నిర్వహించారు.


ముస్తాబైన కేయూ క్యాంపస్‌లోని ఒక విభాగం

మంచి గ్రేడింగ్ దక్కితే మహర్దశే..

- వాస్తవానికి న్యాక్ బృందం పర్యటన కేయూకు ఎంతో ప్రతిష్ఠాత్మకమైందే. ఎందుకంటే ఆ బృందం నివేదిక ప్రకారం లభించే గ్రేడ్‌తో వర్సిటీకి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి.
- కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు యూజీసీ, హెచ్‌ఆర్‌డీ, సీఎస్ఐఆర్, డీఎస్‌టీ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆర్‌యూఎస్ఏ(రాష్ట్రీయ ఉచ్ఛతర్ శిక్షా యోజన) వంటి పలు కార్యక్రమాలు, పథకాలు, విభాగాల నుంచి నిధులు వర్సిటీకి రావాలంటే న్యాక్ నుంచి మంచి గ్రేడ్ పొంది ఉండాలి.
- ఏ ప్లస్ తరహా అత్యుత్తమ గ్రేడ్ కేయూకు లభిస్తే ఈ నిధులన్నీ మంజూరవుతాయి. తద్వారా విద్యార్థుల బహుముఖ వికాసానికి బాటలుపడతాయి. బోధనాపరమైన మౌలిక వసతులు మరిన్ని అందుబాటులోకి వస్తాయి.
- మంచి ర్యాంక్ లభిస్తే విశ్వవిద్యాలయం స్థాయి పెరుగుతుంది. అడ్మిషన్ పొందేందుకు మరింతమంది విద్యార్థులు ముందుకొచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలాంటి విశ్వవిద్యాలయాల నుంచి పట్టాలతో బయటకొచ్చే విద్యార్థులకు ఉద్యోగాల మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుంది. మంచి కంపెనీల్లో ప్లేస్‌మెంట్లు లభిస్తాయి.

ఇది మూడోసారి..

- కేయూను న్యాక్ సందర్శించడం ఇది మూడో సారి.
- 2003లో ప్రొఫెసర్ సి.కొకాటే వైస్‌చాన్సలర్‌గా ఉన్నప్పుడు తొలిసారి న్యాక్ కేయూను సందర్శించింది. అప్పుడు బీ ప్లస్ గ్రేడ్ లభించింది.
- 2009లో వీసీగా ప్రొఫెసర్ లింగమూర్తి హయాంలో రెండోసారి న్యాక్ సందర్శించి, ఏ గ్రేడ్ ఇచ్చింది.
- ఈదఫా మూడోసారి పర్యటనలో న్యాక్ కేయూను పరిశీలించి, ఏ గ్రేడ్‌ను కేటాయిస్తుందో వేచిచూడాలి.

ఉద్యోగులు, విద్యార్థుల చొరవ..

న్యాక్ రాకను పురస్కరించుకొని రూ.3కోట్ల వ్యయంతో కేయూ క్యాంపస్‌లో కొత్త రోడ్లు నిర్మించారు. ప్రస్తుతమున్న అంతర్గత రహదారుల మరమ్మతు చేపట్టారు. అన్ని విభాగాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దారు. విద్యుత్‌దీపాలు ఏర్పాటుచేశారు. క్యాంపస్‌ను అద్దంలా తీర్చిదిద్దడానికి ఈనెల 19 నుంచి ఎన్ఎస్ఎస్ మెగా శిబిరం ప్రారంభమైంది. వారం పాటు సాగే ఈ శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులు క్యాంపస్ అంతటిని శుభ్రం చేస్తున్నారు. పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. మురికి గుంటలను పూడ్చుతున్నారు. మొక్కలను నాటుతున్నారు. పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చూస్తున్నారు. అధ్యాపకులు, ఉద్యోగులు, పూర్వ విద్యార్థులు, నగర ప్రముఖులు ఈ కార్యక్రమంలో తలోచేయివేస్తున్నారు. న్యాక్‌ను మెప్పించడానికి చెమటోడ్చుతున్నారు. అవసరమైతే అదనపు గంటలు పనిచేయాల్సిందిగా వివిధ సంఘాలు ఉద్యోగులకు పిలుపునిచ్చాయి. న్యాక్ పర్యటనకు వర్సిటీ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆగస్టు 20, 27 తేదీలను(ఆదివారాలనూ) యూనివర్సిటీ పని దినాలుగా ప్రకటించింది. న్యాక్ సందర్శన దృష్ట్యా ఉద్యోగులెవ్వరూ సెలవు తీసుకోరాదని కోరింది. వీసీ ఆర్. సాయన్న, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. పురుషోత్తం న్యాక్‌ను మెప్పించే పనిలో నిమగ్నమయ్యారు. క్యాంపస్‌లోని అన్ని విభాగాలను సందర్శిస్తూ అక్కడ జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. అవసరమైన సూచనలు, సలహాలను ఇస్తున్నారు.

విభాగాధిపతులతో వీసీ సమీక్ష..

న్యాక్ సందర్శనను పురస్కరించుకొని కేయూలో సోమవారం అన్ని విభాగాల అధిపతులు, విద్యావేత్తలు, ప్రముఖులతో వీసీ సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్‌ను వర్సిటీకి సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తచర్యలపై అందరి అభిప్రాయాలను సేకరించారు. ఈ సారి కేయూ ఏ ప్లస్ గ్రేడ్‌ను సాధించగలదన్న విశ్వాసం అందరిలోనూ ఉందన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అద్దెల మోత



పోచమ్మమైదాన్‌లో నిరుపయోగంగా ఉన్న రూరల్ జిల్లా నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయ భవనం

"రాజుల సొమ్ము రాళ్ల పాలు" అన్న చందంగా తయారైంది అద్దె భవనాల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల పరిస్థితి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉండగా, వాటిలో 10 అద్దె భవనాల్లోనే కొనసాగుతుండటం గమనార్హం. ప్రతినెలా ఈ కార్యాలయాల అద్దె రూపంలో లక్షలాది రూపాయలను సర్కారు ఖజానా నుంచి చెల్లించాల్సి వస్తోంది. లక్షలు, కోట్ల రూపాయల వ్యవహారాలకు వేదికగా నిలుస్తూ ప్రభుత్వ ఖజానాకు ఎంతో ఆదాయాన్ని సమకూర్చుతున్న రిజిస్ట్రేషన్ శాఖకే అద్దెల చెల్లింపులతో గండిపడుతుండటం గమనార్హం. ఆయా కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తామంటూ ప్రభుత్వం ఇస్తున్న హామీలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి.

రిజిస్ట్రేషన్ కార్యాలయాల వారీగా నెలవారీ అద్దెలు(రూ.లలో)

భీమదేవరపల్లి	4,752
స్టేషన్‌ఘన్‌పూర్	3,754
జనగామ	1,625
కొడకండ్ల	2,432
ములుగు	6,210
నర్సంపేట	9,206
పరకాల	3,500
వరంగల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్	64,268
వర్ధన్నపేట	2,343
వరంగల్ రూరల్	16,048

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 కార్యాలయాల్లో 10 అద్దె భవనాల్లోనే..
- ప్రతినెలా లక్షలాది రూపాయల అద్దెలు చెల్లింపు
- ప్రభుత్వ ఖజానాకు గండి
- సొంత భవనాల నిర్మాణంపై చిత్తశుద్ధి కరువు

❑ హన్మకొండ టౌన్

ప్రభుత్వాలు మారాయి.. ఏకంగా కొత్త రాష్ట్రమే సిద్ధించింది. అయినా రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్యాలయాలకు సొంత భవనాల మోక్షం దక్కలేదు. దీన్నిబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయంపై ఉన్న ఆసక్తి.. వసతుల కల్పనపై లేదని స్పష్టమవుతోంది. ఫలితంగా అరకొర వసతుల నడుమ అద్దె భవనాల్లో రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది కార్యకలాపాలు కొనసాగించాల్సి వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 161 రిజిస్ట్రేషన్ కార్యాలయాలుండగా, వాటిలో 50 ఆఫీసులకే శాశ్వత భవనాలు లేవని తెలుస్తోంది. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ కేంద్ర రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు మరో 11 సబ్ రిజిస్ట్రేషన్(భీమదేవరపల్లి, స్టేషన్‌ఘనపూర్, జనగాం, కొడకండ్ల, మహబూబాబాద్, ములుగు, నర్సంపేట, పర్కాల్, వరంగల్ రూరల్, వర్ధన్నపేట, ఖిలా వరంగల్) కార్యాలయాలున్నాయి. వీటిలో కేవలం మహబూబాబాద్, ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు శాశ్వత భవనాల్లో కొనసాగుతున్నాయి. వరంగల్ రూరల్ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం పూర్తయినప్పటికీ పలు కారణాలు చూపిస్తూ అందులోని ఆఫీసును మార్చలేదు.

అలా మొదలై.. ఇలా ఆగిపోయి..

తెలంగాణ ప్రభుత్వం రెండేళ్ల క్రితం రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు ప్రకటించింది. దీనిపై ఆయా జిల్లాల నుంచి ప్రతిపాదనలు స్వీకరించింది. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా పరిధిలోని శాశ్వత భవనాలు లేని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి రూ.1.98 కోట్లు, మిగతా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు రూ.63 లక్షల చొప్పున కేటాయించింది. వరంగల్ రూరల్, ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణాలు ముందుగా ప్రారంభించి పూర్తి చేశారు. మిగతా కార్యాలయాలకు స్థలాల సేకరణ చేస్తున్న క్రమంలో ప్రభుత్వం భవన నిర్మాణాల డిజైన్‌లు మార్చాలనే కారణాన్ని చూపుతూ నిధుల కేటాయింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవన నిర్మాణాలకు బ్రేక్‌పడింది.

కుంటిసాకులతో 'రూరల్' కార్యాలయ మార్పునకు బ్రేక్

వరంగల్ రూరల్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం వరంగల్ కొత్తవాడలో కొనసాగుతోంది. ఈ కార్యాలయానికి నూతన భవనాన్ని పోచమ్మమైదాన్‌లో రూ.63లక్షలు వెచ్చించి నిర్మించారు. నిర్మాణం పూర్తయి ఆరు నెలలు దాటినప్పటికీ కార్యాలయాన్ని మార్చకపోవడం గమనార్హం. దీని పరిధిలో జిల్లాల విభజనకుముందు హసన్‌పర్తి, హన్మకొండ, ఆత్మకూరు, గీసుగొండ, సంగెం మండలాలకు చెందిన భూ క్రయవిక్రయాలు జరిగేవి. జిల్లాల విభజన అనంతరం గీసుగొండ, సంగెం మండలాలు మాత్రమే దీని పరిధిలో మిగిలాయి. దీంతో రోజుకు రెండు,మూడు రిజిస్ట్రేషన్‌లు కూడా కావడం లేదని సమాచారం. ఇదే విషయాన్ని కారణంగా చూపుతూ అధికారులు కొత్త భవనంలోకి కార్యాలయాన్ని మార్చడం లేదని తెలిసింది. శాశ్వత భవనం ఉన్నప్పటికీ కుంటిసాకులతో కార్యాలయాన్ని మార్చకపోవడం విమర్శలకు తావిస్తోంది.



అద్దె భవనంలో కొనసాగుతున్న రిజిస్ట్రార్ కార్యాలయం

తపాలా సేవలకు.. సమ్మె స్ట్రోక్



గ్రామీణ తపాలా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు నిరవధిక సమ్మె బాటపట్టారు. గత వారం రోజులుగా వారి సమ్మె కొనసాగుతోంది.. సిబ్బంది సమ్మెలో ఉండటంతో ఉత్తరాల బట్వాడాతో పాటు మెయిల్ కొరియర్స్, పింఛన్లు, ఉపాధిహామీ కూలీ డబ్బుల పంపిణీ తదితర సేవలన్నీ స్తంభించాయి. ఉన్నతాధికారులు తమను టార్గెట్ల పేరుతో వేధిస్తున్నారని ఆరోపిస్తూ పోస్టల్ సిబ్బంది నిరసన బాట పట్టిన తెలిసిందే.

- వారంరోజులుగా నిలిచిన పోస్టల్ సర్వీసులు
- అరకొర వేతనంతోనే సరిపెట్టుకుంటున్న పోస్టల్ సిబ్బంది
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కరువు
- టార్గెట్ల పేరుతో ఉన్నతాధికారులు వేధిస్తున్నారనే ఆరోపణ
- సమస్యల పరిష్కారానికి నిరసనబాట

❑ భూపాలపల్లి రూరల్

